స్థాపితము 1927 [illegible] నెం. 93

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 167 :: హైదరాబాద్, సోమవారము 26 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

జులై 3తర్వాత కాంగో పార్లమెంటుసమావేశం

సంప్రదింపులకు స్టేన్లివిల్లినుండి ముగ్గురు ప్రతినిధుల రాక

లియోపాల్డువిల్లి, జూన్ 25: కాంగో స్వాతంత్ర్య దినం జులై 8 తర్వాత కాంగో పార్లమెంటు సమావేశం కాగలదని భావించబడుచున్నది. ఈ సందర్భంగా లుముంబా అనుకూల గిజెంగా ప్రభుత్వ ప్రతినిధులు [illegible] అవసరమైన ఏర్పాట్లు చేసి విషయం చర్చించడానికి లియంపోల్డ్ విల్లి రాష్ట్రంనుండి ముగ్గురు ప్రతినిధులు లియోపాల్డువిల్లికి చేరుకున్నారు. వీరు సమితి కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధితో సంప్రదిస్తున్నారు.

మూసీ ప్రాజెక్టు ప్రాంతంలో 30వేల ఎకరాల సేద్యం

హైదరాబాద్, జూన్ 25

రు. 75 లక్షల వ్యయంతో 1934 అంతానికల్లా నల్లగొండ జిల్లాలోని మూసీనది ప్రాజెక్టు క్రింద 30 వేల ఎకరాల భూమి సేద్యంలోకి తేబడగలదు. రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకుకు ఈ సంవత్సరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చే రు. 25 లక్షల [illegible]దానికి రాష్ట్ర ప్రభుత్వం స్యూరిటీగా ఉండ అంగీకరించినది. ఈ విధంగా మూడు సంవత్సరాలమీద స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చే రు. 75 లక్షలతో గ్రామీణ పరపతి సంఘాలద్వారా నల్లగొండ జిల్లాలో భూముల అభివృద్ధికై కృషి జరుగగలదు.

కౌలుదారీ చట్టంపై రాష్ట్ర గవర్నర్‌చే ఆర్డినెన్సు జారీ

రాష్ట్రపతి ఆదేశాన్ననుసరించి తీసుకోబడిన చర్య

హైదరాబాద్, జూన్ 25

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) కౌలుదారీ వ్యవసాయ భూముల చట్టాన్ని సక్రమపరుస్తూ రాష్ట్ర గవర్నర్ నేడు ఆర్డినెన్సును జారీ చేశారు.

ఈ చట్టానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించలేదని ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చెల్లనేరదని తీర్పు ఇచ్చినది.

వ్యవసాయ భూముల విషయంలో కౌలుదార్ల హక్కులకు, ప్రయోజనాలకు రక్షణ కల్పిస్తూ ఈ శాసనం చేయబడిన విషయం పత్రికా పాఠకులకు విదితమే. గవర్నర్ యీ ఆర్డినెన్సును జూన్ 17వ తేదీన జారీ చేయగా నేడు ప్రభుత్వం చే సర్వ జనులకు తెలియపరచే నిమిత్తం ప్రచురింపబడింది ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ సమావేశంలో లేనందున గవర్నర్ ఆర్డినెన్స్‌ను జారీ చేసే అవశ్యకతను తీసుకున్నారు.

శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టులు

మంజూరు ఇవ్వాలని కేంద్రానికి అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 25

శ్రీశైలం- పోచంపాడు ప్రాజెక్టుల అమలుకు వెంటనే అనుమతించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సాయంత్రం ఇక్కడ జరిగిన సభలో తీర్మానం ఆమోదింపబడింది. అఖిల పక్ష కన్వెన్షన్ చర్యాసమితి ఏర్పాటు చేసిన ఈ సభకు వేలాది జనం హాజరయినారు. దీనికి ప్రజా పార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించగా కమ్యూనిస్టు పార్టీ తదితర పక్షాలవారు ప్రసంగించారు.

ఎలిజబత్‌విల్లికి షోంబే ఆగమనం

ఎలిజబత్‌విల్లి, జూన్ 25

కాంగో కేంద్ర ప్రభుత్వం చే 2 మాసాలపాటు నిర్బంధంలో నుంచబడిన కటాంగా ప్రెసిడెంట్ మోయిస్ షోంబే విమానంలో నిన్న యిచటికి వచ్చాడు.

ఆయన రాకకు కొన్ని గంటలు పూర్వమునుండే వందలకొలది కటాంగా ప్రజలు స్వాగతమిచ్చుటకు సమితి విమాన కేంద్రంనుండి నగరము వరకు 10 మైళ్ళ దారిలో కాచుకొని యున్నారు. సాయంత్రం ప్రెసిడెంటు విచ్చేయనున్న వార్త అందుటతోనే నగరమంతా శోభాయమానంగా అలంకరించబడింది. షోంబే, ఆయన విదేశీయాంగ మంత్రి శ్రీ ఎవారిస్టు కెంచా విమానం నుండి దిగుచుండగా జయజయధ్వానాలుమిన్నుముట్టాయి. పునః సమావేశమగుచున్న కాంగో పార్లమెంటుకు కంటాగా ప్రతినిధుల సంపాలను పరతువైనే తమను విడుదలచేసినట్లు షోంబే తెలియజేశాడు.

లావోస్‌పై జూరిక్ చర్చలు

ఆశాజనకంగా లేనట్లు వార్త

జూరిక్, జూన్ 25

లావోస్ తాటస్థ్యమును పరిరక్షించుటకు భవిష్యత్తు అంతర్జాతీయ కంట్రోల్ విషయమై యిచట జరుగుచున్న చర్చల్లో మెరుగు యేమాత్రమగుపించుటలేదు. రష్యావారికన్నా కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావో పక్షీయులు కఠినమార్గాన్ననుసరిస్తున్నారని ఒక అధికార వర్గంద్వారా తెలిసింది.

కాంబోడియా రాజ్యాధినేత యువరాజు నోరోడోం సిహనౌక్, ప్రధాన సలహాదారు యువరాజు బోనోం, సౌవన్న ఫౌమా, సౌఫానౌ వాంగ్‌ల మధ్య యీ చర్చలు జరుగుచున్నవి.

లావోస్‌ను తటస్థంగా నుంచుటకు కాంబోడియా చేసిన ప్రతిపాదనలను వారు చర్చిస్తున్నారు. ఈ ప్రతిపాదనలను యీ వారాంతానికే ప్రకటించాల్సియున్నా, అనుకోని యిక్కట్లు ఉత్పన్నమైనందున వచ్చే వారాంతానికాని ప్రకటింపబడే అవకాశాలేదని పై అధికారవర్గం సూచించింది.

14 రాజ్యాల జెనీవా సమావేశం, 4 రోజుల యువరాజుల సమావేశమును జరుపుటకు శారకుడైన యువరాజు నోరోడోం నిన్న ముగ్గురు యువరాజులతో వివాదాంశాలను గూర్చి చర్చించాడట.

గుల్హాతి కమిషన్‌చే కృష్ణాబ్యారేజిదర్శనం

ఇంతవరకు దర్శించిన ప్రాంతాల్లో సరియైన వివరాలు లభించలేదని గుల్హాతి వెల్లడి

విజయవాడ, జూన్ 25

నిన్న యిచటికి విచ్చేసిన గుల్హాతి కమిషన్ కృష్ణాబ్యారేజిని దర్శించింది. బ్యారేజీ సందర్శనానంతరం కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. డి. గుల్హాతి విలేఖరులతో మాట్లాడుచు కృష్ణా, గోదావరీనదుల జలాన్ని వివిధ చోట్ల అంచనా వేయుట, యీ ప్రాంతంలోని వివిధ ప్రాజెక్టుల కవసరమగు నీరును తెలిసికొనుట, కొంత గోదావరీ నదీజలాన్ని కృష్ణకు మళ్ళించే అవకాశాలను పరిశీలించుట కమిషన్ చేయవలసినపని అని అన్నారు.

ఇంతవరకు దర్శించిన చోట్ల లో నేకరించిన సమాచారాన్నిబట్టి నదుల్లో ప్రవహించునీటిని, యితర వివరాలను అంచనా వేయుటకు వీలు లేకుండా యుందని, ఆయా ప్రాంతాలలో వివరాలను సేకరించి పొందుపరచుటను పరిశీలించుట కమిషన్ చేయవలసిన పనుల్లో ముఖ్యమైనదని. ఇందు నిమిత్తమై కమిషన్ కొయనా ప్రాజెక్టును కూడ దర్శించాల్సి యుందని గుల్హాతి చెప్పారు.

విలేఖరులడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ తమ నివేదికాంశాల వాధారంగా చేసుకొని 1951 ఒడంబడికను పునః పరిశీలించవలసి రావచ్చునని తాను యెట్టి ప్రకటనా చేయలేదని గుల్హాతి ఖండించారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రాలు తమకనుకూలముగా అంశాలను మార్చుకుంటారను సంశయాన్ని కూడా ఆయనఖండించారు. అలాజరిగిన సునాయాసంగా తెలుసుకోవచ్చునని, వివరాల సేకరణలో రాష్ట్రాలన్నీ తమకు సహాయపడుచున్నందున యే రాష్ట్రం కూడ అలాంటి పని చేస్తుందని తాననుకోవడంలేదని, రాష్ట్రాలు సమర్పించిన వివరాలు సమగ్రంగాలేవని కమిషన్ భావిస్తే హెచ్చు వివరాలను తెలియజరచాలని కోరుతుందని శ్రీ గుల్హాతి చెప్పారు.

భోపాల్ నుండి నిన్న యిచటికి విచ్చేసిన గుల్హాతి కమిషన్ నేడు భవనేశ్వరాన్ని కూడ దర్శించింది.

మహబూబ్‌నగర్‌లో పారిశ్రామిక క్షేత్రం

నెలకొల్పాల్సిన ఆవశ్యకత యుందని పరిషత్ అధ్యక్షుని వెల్లడి

మహబూబ్‌నగర్, జూన్ 25

మహబూబ్‌నగర్ జిల్లాను పారిశ్రామికంగా వెనకబడిన జిల్లాగా ప్రకటించాలని, జిల్లాలో పారిశ్రామిక క్షేత్రము నొకదానిని నెలకొల్పాల్సిన ఆవశ్యకతయుందని గత 17 వ తేదీన యిచట వ్యాపారులు, ప్రత్యేక సమావేశంలో మాట్లాడుచు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సి. అభిప్రాయపడ్డారు.

జిల్లానభివృద్ధిపరచుటకు స్థానిక వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు తమ సహకారాన్నందజేయాలని ఆయన కోరారు. ప్రయివేటు పారిశ్రామిక వేత్తలకు వివిధరీతుల సహాయమందజేయబడుచున్నదని, రు. 4000 మంది రు. 15 లక్షల వరకు పెట్టుబడులుపెట్టి పరిశ్రమలను అభివృద్ధి పరచవచ్చని శ్రీరామచంద్రారెడ్డిచెప్పాడు.

ఉపన్యాసానంతరం 81 మంది కలిసి ఒక పారిశ్రామిక సహకార సంఘాన్ని యేర్పాటు చేసుకున్నారు. పారిశ్రామిక క్షేత్ర ప్రాజెక్టును విజయవంతమొనర్చుటకు యీ 81 మంది దీక్ష వహించారు. డైరెక్టర్ల సమితి సభ్యుడు శ్రీ టి. ఎం. రెడ్డి పారిశ్రామిక సహకార సంఘానికి కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

ప్రయివేటురంగములో పరిశ్రమలను నెలకొల్పువారికి ప్రభుత్వము సహాయపడు విధానాన్ని గూర్చి జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. రాజగోపాల్ నాయుడు వివరించాడు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఖాజామహబూబ్ పారిశ్రామిక క్షేత్ర విషయములో పారిశ్రామిక వేత్తలు శ్రద్ధ వహించాలని కోరారు.

కరీంగంజ్ సరిహద్దు పోలీస్‌చే 11 గురు పాకిస్తానీయుల అరెస్టు

కరీంగంజ్, జూన్ 25

11 గురు పాకిస్తాన్ జాతీయులను పాస్‌పోర్టు, విసాలేకుండా భారత సరిహద్దుల్లోకి వచ్చారని కరీంగంజ్ సరిహద్దు పోలీస్ అరెస్టు చేసినట్లు యిచటి పోలీస్ వర్గాల ద్వారా తెలిసింది. వారిలో యిద్దరికి కరీంగంజ్ సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ రెండేసి మాసాల శిక్ష విధించాడు. మిగతా వారిని జైలుగస్సడీలో నుంచుటకు ఆదేశించాడని కూడ తెలిసింది.

మలేరియా నిర్మూలనకు రు. 55 కోట్లు

మూడవ ప్రణాళికాంతానికి వ్యాధి నిర్మూలనావకాశం

న్యూఢిల్లీ, జూన్ 25

మన దేశంలో దాదాపు ఏటా పది లక్షల మంది ప్రాణాల పొట్టబెట్టుకునే మలేరియా వ్యాధి మూడవ ప్రణాళిక అంతం వరకు తుడిచిపెట్టుకోపోగలదని నిపుణుల అంచనా.

మూడు సంవత్సరాల క్రితము మలేరియా నిర్మూలన కార్యక్రమము మన దేశములో ప్రారంభించబడింది. మలేరియా వ్యాధి నిర్మూలనకు మూడవ పంచవర్ష ప్రణాళికా కాలములో కేంద్ర ఆరోగ్య మంత్రాంగం రు. 55 కోట్లు కేటాయించినది. మూడవ ప్రణాళికలో అంటువ్యాధుల నిర్మూలనకై ప్రత్యేకించబడిన రు. 92 కోట్లలో మలేరియా వ్యాధికి ప్రత్యేకించిన మొత్తం సగానికన్నా అధికంగా ఉన్నది.

వివిధ ఆరోగ్య ప్రణాళికలకై మూడవ ప్రణాళికలో రు. 841 కోట్లు కేటాయింపబడినవి. దీనిలో మలేరియా నిర్మూలన పథకానికి 16 శాతం కేటాయింపబడినది. రెండవ ప్రణాళికా కాలములో మలేరియా నిర్మూలనకు రు. 45 కోట్లు ఖర్చు చేయబడినవి. మూడవ ప్రణాళికాంతం వరకు ఖర్చు చేయబడే డబ్బును కలుపుకొనగా రు. 100 కోట్లు కాగలవు.

గుర్తుపట్టని వారిచే నల్గురి వధ

ఆగా, జూన్ 25

నిన్న సూరీల్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కాత్రౌరి, దాదిసాగ్రామాలలో గుర్తుపట్టనివారిచే నల్గురు చంపబడినారు. మరో ఐదుగురు గాయపరచబడినారు. చంపబడిన వారిలో జిల్లా పరిషత్ సభ్యుడు, జిల్లా సహకార సంఘ డైరెక్టర్ ఉన్నారు.

కాందిశీకుల శిబిరంపై దాడి

పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, జూన్ 25

హుగ్లీ జిల్లాలో పాండువావద్దగల కాందిశీకుల రవాణా శిబిరంపై దాదాపు 700 మంది కాందిశీకులు ఇటుకపెల్లలు, రాళ్లతో దాడిజరుపడంవల్ల పోలీసులు బాష్పవాయు ప్రయోగాన్ని చేయవలసి వచ్చింది.

ఈ ఘర్షణలో ఒక సబ్ డివిజనల్ ఆఫీసర్ 25 గురు పోలీసులకు గాయాలు తగిలాయి. వీరిలో ఇద్దరి స్థితి ప్రమాదకరంగా ఉన్నది.

వాషింగ్టన్ నగరం కమిషనరుగా ప్రముఖ నీగ్రో నియామకం

వాషింగ్టన్, జూన్ 25

ప్రముఖ నీగ్రో నాయకుడైన శ్రీ ఫ్రాంక్ డి రిప్స్‌ను వాషింగ్టన్ పురపాలక సభ్యుడుగా ప్రెసిడెంటు కెనెడీ ఎన్నిక చేశారు. ఈ పురపాలక సంఘములో మొత్తం ముగ్గురు సభ్యులు ఉంటారు.

శ్రీ రిప్స్‌ను ఈపదవికి తను నామినేట్ చేయదలచినట్లు శ్రీ కెనెడీ బుధవారంనాడు ప్రకటించారు. ముగ్గురు కమిషనర్లతో కూడిన ఈ పురపాలక సంఘం వాషింగ్టన్ నగరంతో సహా కొలంబియా జిల్లా వ్యవహారాలన్నింటినీ చక్కదిద్దుతూంటుంది.

లాంఛనముగా శ్రీ రిప్స్ నియామకం అమెరికా సెనేటు ధ్రువపరచే నిమిత్తం పంపబడుతుంది.

కమిషనర్ల బోర్డులో నీగ్రోను నియమించడం ఇదే ప్రథమం. వాషింగ్టన్ నగర చట్టాలను అమెరికా రాజ్యాంగ చట్టాన్ని అనుసరించి కాంగ్రెసు సభవారు రూపొందిస్తుంటారు.

బోర్డులో ఒక కమిషనరైన శ్రీ రాబర్టు మెక్‌లారిన్ ఒక లాంపెసీలో చేరడానికి తన పదవికి రాజీనామా ఇచ్చారు. ఆ స్థానంలో శ్రీ రిప్స్ నియమించబడుతారు.

దోపిడిదొంగల ముఠాకు 6 సం॥ల కఠిన శిక్ష

హైదరాబాద్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జిచే విధింపు

హైదరాబాద్, జూన్ 25

మహారాష్ట్రలోని షోలాపూర్ నివాసులు రామ్‌దాస్, నారాయణ సింగ్, గణేశ్, మిశ్రీలాల్, జైరామ్, జబల్‌పూర్ నివాసి రామ్‌కిషన్ అను అంతర్రాష్ట్రీయ దోపిడి దొంగల ముఠాకు ఆరు సంవత్సరాల కఠిన శిక్ష, తలా రు. 200 జరిమానాను హైదరాబాదు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ వి. శ్రీనివాసరావు విధించారు.

భగవాన్ సింగ్, హన్సాబాయి, సీతారామ్ అనే షోలాపూర్ నివాసులు, తాజర్ ఖాన్ అనే హైదరాబాదు నివాసి నిర్దోషులుగా తీర్పు చెప్పబడినారు.

వీరంతా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూర్‌లలో వివిధ ప్రాంతాలందు భీషన్ సింగ్ అనే దోపిడి దొంగ నాయకత్వంలో చాలా దొంగతనాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వీరు నల్లగొండ, హైదరాబాదు, మహబూబ్‌నగర్, నిజామాబాదు జిల్లాలలో దొంగతనాలు చేశారు.

లావోస్ విషయంలో కాంబోడియా ప్రతిపాదనలు

ఉపసంహరించుకుంటూ సిహనౌక్ ప్రకటన

జూరిక్, జూన్ 25

లావోస్‌లో అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ పాత్ర పని చేయాల్సిన విధానాన్ని గూర్చిన పథకమును జెనీవా లావోస్ సమావేశంలో సమర్పించు వుద్దేశాన్ని తాను విరమించుకున్నట్లు కాంబోడియా రాజ్యాధినేత యువరాజు నోరోడోం సిహనౌక్ గతరాత్రి ప్రకటించాడు.

తాను సమర్పించు పథకవిషయమై జెనీవా, అమెరికా, రష్యాదేశాలు తగవులాడు సూచనలున్నట్లు విదేశీ వ్యవహారాలమంత్రి జెనీవా నుండి తనకు తెలియజేశాడని, యిట్టి పరిస్థితిలో ప్రతిపాదనలను సమావేశంలో నుంచుట నిరర్థకమని, అంతేకాకుండా లావోస్ మూడు వర్గాలకు చెందిన యువరాజుకూడ తన ప్రతిపాదనలకు సుముఖంగాలేరని సిహనౌక్ వెల్లడించాడు.

తన ప్రతిపాదన విఫలమైన తర్వాత యిపుడు కాంబోడియాకు తిరిగివెళ్ళుటకు సిహనౌక్ యోచిస్తున్నాడు. కాని ఎన్నడు తిరిగి వెళ్ళేది యింకా నిర్ధారణ కాలేదు.

అంతకుముందు విలేఖరులతో మాట్లాడుచు ప్రస్తుత జెనీవా సమావేశము ఫలవంతం కాగలదనే ఆశ సడలిందని ఆయన అన్నారు.

కాంబోడియా సామరస్య సూత్ర పథకాన్ని మంగళవారం సమావేశములో సమర్పించాల్సి యుండింది. లావోస్ యుద్ధవిరమణపై అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ పర్యవేక్షణ యుండాలని, కంట్రోల్ కమిషన్ సమయమువచ్చినప్పుడు తటస్థ కమిషన్‌కు స్థానం కల్పించాలని కాంబోడియా పథకంలో సూచించబడింది.

లావోస్‌వారు తమ విభేదాలను సమావేశంలో వెల్లడించుటకు అంగీకరించుటలేదు తమ విభేదాలను కప్పిపుచ్చుకొనుటకు మాత్రమే లావోస్ మూడు వర్గాలకు చెందిన యువరాజులు యిచట సమావేశమగుచున్నారని సిహనౌక్ ప్రకటించాడు.

వివాహములకు సూటన్సాక్

విదేశీ, స్వదేశీ, ఉలెన్, సూటింగ్ (ట్వీడ్స్, గ్యాబడీన్) లగొప్ప స్టాక్ యిప్పుడే వచ్చినది.

పెండ్లికుమారుల సూట్లకు

ఉలెన్ దుస్తులకు హైదరాబాద్‌లోని ప్రఖ్యాత కేంద్రమునకు దయచేయండి:

ఆర్. పెంటోజి

పత్తర్‌గట్టీరోడ్, హైదరాబాద్ (ఆ. ప్ర)

ఫోన్: 4769.

A A

A GOLDEN OPPORTUNITY

FOR

BOYS & GIRLS, EMPLOYED OR UNEMPLOYED

MATRICS- UNDERMATRICS- INTERMEDIATES- GRADUATES

You can get a job of Rs. 125 to 500 per month after passing one of the GOVERNMENT RECOGNISED or other ENGINEERING EXAMINATIONS given below. Suitable courses are avilable for Graduates, Intermediates, Matrics, Undermatrics and Primary pass students. Science and Drawing not compulsory for admission (These subjects are taught to the required standard free of charge). Courses are taught in English, Hindi, Urdu, Panjabi, Marathi, Gujarati, Bengali, Assamese and other regional languages. Separate classes for girls in Tracing. Draughtsmanship, Architecture and Radio Mechanism.

Other Unique Facilities Provided By This Institute: Students can study these courses at our Training Centres without any residential restriction. Thers is no restriction of age for admission. Employed or Unemployed candidates of any age can get admission and qualify for Recognised Engineering Diplomas and Degrees. Students unable to attend classes personally can take up POSTAL TRAINING COURSE and Study at their homes. They will be given FREE PRACTICAL TRAINING in our centres. Books/Printed lesson are supplied FREE as per rules. PART-TIME EVENING Classes arranged for Employed persons. Employment Assistance on passing the Exam. Free Training to Failures. Fees most moderate and payable in easy Instalments. Personal relations and homely atmosphere during and after training. Hostel available (Approx. expenses Rs. 50/60 p. m.) Many other facilities not provided elsewhere (Note: it is not compulsory to live in hostel)

COURSES OF STUDY

A. M. I. E. [India]: Recognised by Govt. of India and Union Public Service Commission equal to B. E. Degree in Engg. Duration for matrics 3 years; for I. Sc. & B. Sc. 2 years. Apprenticeship arranged.

Grad. I.T.E. [India]: Recognised by Govt. of India equal to Degree in Telecommunication [Duration TWO-YEARS for Higher Secondary, I.Sc. or B.Sc. or THREE-YEARS for Matrics. Details in Prosp.].

G.D. ARCHITECT COURSE: Recognised by Govt.-of India. Students can get a starting salary of Rs. 350/-p.m. Matrics, Intermediates and Graduates. (Details in Prosp.).

CITY & GUIDES ELECTRICAL ENGG. COURSE: Recognised by Govt. of India. Duration TWO YEARS for Matrics with any subjects or Division. ONE YEAR for I.Sc. & B.Sc. or Matrics working in Electrical Departments or workshops.

ICE, LME, LEE, LAE, Govt. of India recognised Diplomas in Civil, Mechanical, Electrical, Automobile Engg. Duration TWO YEARS. (Details in Prospectus).

Govt. of India, Ministry of Labour I.T.I. Examinations for Draughtsman [Civil/Mechanical] Surveyor, Electrical Radio Mechanic, Motor Mechanic, Fitter, Turner and many other Traders [Details in Prosp.]

Govt. Electrical Supervisor Examination, [Duration Six Months.

DIPLOMA COURSES: For Matrics, Intermediates, Graduates [Duration: ONE YEAR each] in Civil. Mechanical | Electrical | Automobile | Radio | Structural-Engg., Refrigeration Servicing & Foundry Practice, Surveying Buildings & Roads Overseer, Irrigation Overseer, Mechanical Overseer, Elecrical Overseer, DRAWGHTSMAN [Civil or Mechanical].

TECHNICIANS COURSE: [Duration Six Months each] 5th & 6th class pass or under-matrics can get admission Electrician, Turner, Motor Mechanics, Radio Mechanic.

SHORT TERM COURSE; Transistor [Pocket Radio] Mechanic, Tracer, Welder, Wirman, Die Fitter, Battery-Charger, [Armature Winder]. Neccessary arrangements are in hand to start courses in Television Servicing Cinematography, Photography, TapeRecording, Telephone Operating, Telegraphy.

For further details please study prospectus which can be had from Head Office on cash payment by Sending Rupee ONE MO/PO to:-

Principal **ASIA ENGINEERING INSTITUTE**

Head Office: Asia House, 21, Daryaganj, DELHI-6.

TrainingCentres alredy exist at 21-Daryaganj, DELHI. Club Road, LUDHIANA, 111/306-L Ashok Nagar, KANPUR. Sitabuldi Main Road NAGPUR, Sadar Manzil, BHOPAL, Nakodar Raod JULNDUR CITY, Arrangements in hand to start shortly now centers: at AHMEDABAD | BANGALORE | BOMBAY | CALCUTTA | GAUHATI | JUBBULPORE | JAMNAGAR | HYDERABAD | MADRAS | MYSORE | PATNA | PATIALA | SHILLONG | and other important towns of India.

Schools, Institutions, Societies, Organisations or Individuals interested to run these classes in any town may write to Technical Training Promotion Department for futher details. All facilities will be provided.

Note: 1. Classes for various courses start on 20th july and 10th July, 10th August, respectively, Limited-seats are avilable in each course hence students are advised to reserve their seats immediately by sending Rs. 5/-M.O./P.O. to Head Office. Postel Students can get admission at any time.

NOTE: Please do not forget to write your name and address (CLEARLY) in all the letters/M.O. Coupons sent to this office. All enquiries should be addressed to Head Office and 15 np. stamps should be enclosed for reply.

PLEASE REMEMBER "ASIA ENGINEERING INSTITUTE IS ASIA'S LARGEST LOCAL-CUM-POSTAL TRAINING INSTITUTE."

JOIN EARLY AND MAKE YOUR FUTURE BRIGHTER-SHORTEST TERM COURSES-MINIMUM FEES MAXIMUM FACILITIES.

(PRATAP)

మీ వయస్సు
37 సం॥ లు ఉన్న
మీకు వెనుకటివలె దగ్గరి నుండి చిన్న అక్షరములను చదువజాలలేరా? ఎప్పుడైనా సాయంకాలము చదువునుండగా కొన్ని అక్షరపంక్తులు 2, 3 సెకండ్ల కాలము మీ దృష్టినుండి అదృశ్యమైనట్లు అగునా? లేక చదువునపుడు తలనొప్పి, తల భారమని పించునా? సూదిలో దారము పెట్టజాలరా?
ఒకవేళ ఇట్లయిన యెడల యిదే మంచి సమయము. మీ కండ్లను పరీక్షింపజేసి తగు కంటి అద్దములు చేయించుకొనివాడవలెను. కంటి పరీక్ష మాత్రమే సరిపోదు. కంటి అద్దము (లెన్స్) ఎన్నికకు కూడా ప్రఖ్యాత నేత్ర వైద్యుని సలహా అవసరము పీరిసలహాతో ఏకీభవించవలెను. నేడే దేశపుప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణులు డాక్టర్ లుఖ్మాన్ గారితో సంప్రదించండి.
మేనేజర్ పోరూం
డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్
జనతా ఆప్టీషియన్
నిజాంపాహిరోడ్, హైద్రాబాద్.
ఫోన్ నెం: 5141.

రాష్ట్రప్రభుత్వ ప్రెస్ సిబ్బంది సంఘం

సమావేశ నిర్ణయాలు

హైద్రాబాద్, జూన్ 25

ఈ నెల 16 వ తేదీ సాయంత్రము యూనియన్ ఆఫీసులో జరిగిన జనరల్ బాడీ సమావేశానికి శ్రీ జి. రామిరెడ్డి అధ్యక్షతవహించారు. ఈ క్రింది తీర్మానములు ఆమోదించబడినవి.

గవర్నమెంటు ప్రెస్‌లో కార్మికులకు (అమీర్‌పేట తెలుగుప్రెస్‌నందు) కష్టములు మితిమీరుచున్నవని పేర్కొంటూ, సెలవులు సకాలములో గ్రాంటుచేయడము లేదని, జీతములు కోతకు గురిఅయి నెలలతరబడి రాక ఆర్థికంగాఅగాటాట్లుపడుతున్నారు.గాన అధికార్లు ఈప్రెస్‌కు ఇద్దరు గుమాస్తాలను పంపి, యీ ప్రెస్ తాలూకు జీతములు, లీవులు. సప్లిమెంట్లు, గ్రాంట్ల విషయంలో అనవసరపు కాలయాపనను అరికట్టవలసిందని సభ్యులు అభ్యర్థించారు.

కొంతమందికి ఇంక్రిమెంట్లు 8 నెలలు బాటినకు యిప్పటికీనీ వేయలేదు. వెంటనే వారికి ఇంక్రిమెంట్లు, బాటి తాలూకు ఎరియర్సు యిప్పించాలని, మధ్యాహ్న కాల మందు వర్కర్లు భోజనము చేయుటకు విశ్రాంతి తీసుకొనుటకు వసతిలేదు గాన ఆఫీసు బిల్డింగుముందు భాగములో లెట్రినుకు ప్రక్కన వున్న నీటివసతి గలిగిన గదిని భోజనాలగదిగా వర్కర్లకు యిప్పించవలసినదిగానుఅధికార్లకు విజ్ఞప్తి చేయబడింది.

వర్కర్సు సర్వీసు కన్ఫర్మేషన్ విషయమును కర్నూల్ స్టాఫ్‌కు సంబంధించిన జి. ఓ. లో అనిశ్చితమగు సర్వీసు కన్ఫర్ మేషన్ అనువర్తించుచున్నందున, వారివారి నియామకపు తేదీలగాయతు సర్వీసులను ఖాయంచేయాలని, తెలుగు ప్రెస్ వర్కర్లకు వర్కులేదని ఒకవైపు చెప్పుచున్నను, వున్న వర్కును కూడా తెలుగుప్రెస్ నుంచి తీసుకొనిపోవు చర్యను నిరసించుచు తెలుగువర్కును యింకా తెప్పించి యిక్కడ చేయించాలని అధికార్లను కోరారు.

షిఫ్టు పద్ధతి త్వరలో ప్రవేశ పెట్టబోతున్నారు. కనుక అనేక మైళ్ళ దూరములో వుండి యిప్పుడే రాలేక అవస్థపడుచున్న శిబ్బందికి ఇండ్ల వసతి చూపలేదు. సైకిలు అలవెన్సు యివ్వలేదు. షిఫ్టుకు 8 గంటల టైముకు దాదాపు రావలసి వున్నదిప్రతి కార్మికునకుఅదనంగాడబ్బు ఖర్చుఅగును. తక్కువ జీతముతో ఆర్థికంగా బాధపడుచున్న కార్మికులకు సిటీ అలెవెన్సుమ ద్రాసు పద్ధతినిగాని, లేక 30 శాతి అదనపు షిఫ్టు ఆలెవెన్సుగాని వర్కర్లకు యిప్పించి. రొట్టె, పాలు వర్కర్లకు యిప్పించాలని అధికార్లకు సభ్యులు సూచించారు.

దాదాపు 80మంది పనిచేయుచున్న తెలుగుప్రెస్‌కు ఒకేఒక మురుగు దొడ్డి చాలుటలేదు. గాన యిచ్చట ఫ్యాక్టరీ ఆక్టు ననుసరించి లెట్రినులు. మూత్రశాలలు ఏర్పాటు చేయవలసిందని సలహా యిచ్చారు.

సీనియర్ ఫోర్ మెన్(తెలుగుప్రెస్) చర్యలవల్ల అనేక రకములుగ పనివారు కష్టపడుచున్నారు. ఈయన కర్నూలుప్రెస్‌లో సెటిల్ సెక్షెనుకు మాత్రమే వున్నప్పుడు ఈయనచర్యను గురించి ఆసెక్షెను కార్మికులు అధికారులకు తెలుపుకొనుట జరిగినది. ఇప్పుడు తెలుగుప్రెస్ మొత్తము యీయన గారిని సీనియర్ ఫోర్ మెన్‌గా ఇంఛార్జి యిచ్చినందువల్ల కార్మికులకు అనేక విధములుగ కష్టపెట్టుచు ఎంతసేపు కార్మికులమీద కక్ష సారింపుచర్యలతో రిపోర్టుచేయుట, వర్కర్సుకు అవకాశము చేయగలుగుటయే అయననిత్య కృత్యమై పోయినందున వర్కర్లు బాధపడుచున్నారు. ఈ చర్యలకు ఈసభవారు ఏకగ్రీవంగా నిరసించుచూ సమర్థుడైన ఫోర్మెన్‌ను యిక్కడ వేయాలని అధికారులకు తెలియచేయ నిశ్చయించారు.

కార్మికులు అధికార్లను కలుసుకొని తమ కష్టములు చెప్పుకొనుటకు ఇంటర్వ్యూవ్రాసుకొన్నాజవాబురావడములేదు. అధికార్లను కలుసుకొనుటకు ఫోర్ మెన్ పర్మిషన్ యిచ్చుట లేదు. కార్మికులు నష్టకష్టములకు గురియగుచున్నారు. పై అధికార్లను కలుసుకొనుటకు పర్మిషన్లు యివ్వవలెనని కోరడమైనది. అధికార్లకు పంపిన ఎట్టి అప్లికేషనులుగాని, కాగితములుగాని సక్రమముగా అధికార్లకు పంపవలయుననియు అట్టే పెట్టి పంపకుండుట అక్రమమని, సీనియారిటీని గుర్తించకుండా యిచ్చిన ప్రమోషన్లను రద్దుపర్చి సక్రమమగు సీనియారిటీ ప్రకారం ప్రమోషనులు యివ్వవలెననని ఈ సభలో అధికార్లను కోరుచూ తీర్మానించబడింది.

జూరిక్ చర్చలు 'సంతృప్తి కరం'

ప్రిన్స్ సౌవన్నఫౌమా అభిప్రాయం

జూరిక్, జూన్ 25

జూరిక్‌లో జరిగిన లావోస్ నాయకత్రయ శిఖరాగ్ర చర్చలు మొత్తం మీద సంతృప్తికరంగానే ఉన్నాయని తటస్థవాద మాజీ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫౌమా నిన్న టాస్ విలేఖరికి చెప్పారు.

మిత్రరు ప్రభుత్వ నిర్మాణాన్ని గూర్చి కూడా నిర్ణయాలు తీసుకోదలిచాముగాని లావోస్ రాజు సౌవంగ్‌వతనాతో మంతనాలు జరుపనిదే యీవిషయంపరిష్కారం కాదన్న అభిప్రాయానికి వచ్చి ఆ అంశం వాయిదా వేసుకున్నామని కూడా సౌవన్నఫౌమా తెలిపాడు.

.....

పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత

పిల్లల భద్రతకై నియమింపబడిన కమిటీ అంగీకారం

మద్రాస్, జూన్ 25

6సంవత్సరాల లోపు పిల్లల భద్రత విషయమై పరిశీలన జరుపుటకు కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘముచే నియమింపబడినకమిటీ నగరములో చర్చలు జరిపినపిదప సాంఘిక సంక్షేమ సేవలలోను, యితర వివిధాంశాలలోను పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చుటకు అంగీకరించినట్లు తెలిసింది.

కమిటీ చర్చలు నిన్ననే ముగిసినవి. కొందరుసభ్యులు బెంగ్లూర్‌లో అధికార, అనధికార సంస్థలతో చర్చలు జరుపు నిమిత్తమై గత రాత్రి అచటికి వెళ్ళారు.

పిల్లల సంక్షేమానికి విస్తృత సౌకర్యాలు కల్గించుటకు వీలుగా పిల్లలకు సంబంధించిన చట్టాలలో మార్పు, ప్రిస్కూల్ టీచర్ల యితరసాంఘికకార్యకర్తల శిక్షణ సమస్యలు యిచటి సమావేశంలోచర్చించబడినట్లు కమిటీ జారీచేసిన ఒకపత్రికా ప్రకటనలో పేర్కొనైనది.

న్యూఢిల్లీ లేడీ ఇర్విన్ కళాశాల డైరెక్టరెస్ శ్రీమతి వి. తారాబాయి అధ్యక్షతగల యీకమిటీ మద్రాస్‌లో జరిపినట్టి సమావేశాలే సెప్టెంబర్‌లో తూర్పుమండలానికొరకు,అక్టోబర్ లో ఉత్తర మండలాని కొరకు, జరుపనున్నట్లు ఆ ప్రకటనలో వెల్లడించబడింది.

మద్రాసులో జరిగినచర్చల్లో కేరళ ఉపముఖ్యమంత్రి శ్రీ శంకర్, ఆంధ్ర మాజీమంత్రి శ్రీ వి. బి. రాజుకూడ పాల్గొన్నారు.

బందరు ఆంధ్రకేసరి హాలులో బహిరంగ సభ

మచిలీపట్నం, జూన్ 25

18వతేది ఉదయం 10 గంటలకు ఆంధ్రకేసరి హాలులో శ్రీయుత సి. వీరభద్రరావు (అడ్వకేటు) గారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను.

ప్రముఖ శాస్త్రజ్ఞుడయిన శ్రీ కె. యస్. కృష్ణన్, సుప్రసిద్ధ రచయిత "స్వరాజ్య" పత్రిక సంపాదకులు అగు శ్రీ భాసా సుబ్బారావు గార్ల మరణమునకు చింతిల్లుచూ వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ తీర్మానము చేయబడెను.

బందరు హిందూ కాలేజీ సెకండరీ స్కూలు కేంద్రములో స్కూలుఫైనల్ పరీక్షల ఫలితములు ఇంతవరకు ప్రచురింపనందున వందల కొలది విద్యార్థులకు కళాశాలలలో ప్రవేశమునకు అవకాశము లేకపోవుటచే నష్టదాయకముగా ఉన్నదనీ; కనుక ఎక్కువ అనుమానమంగల వారికేసులు మినహా మిగతావారి ఫలితములు వెంటనే ప్రచురింప పరీక్షాధికారులను ప్రభుత్వము ను ఈ సభవారు కోరుతూ ఇంకొక తీర్మానము చేయబడెను.

శ్రీయుతులు పెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రి, ఆవులకోటేశ్వరరావు (మునిసిపల్ కౌన్సిలరు) యస్. భక్తవత్సలం (అడ్వకేటు) గార్లు ఉపన్యసించిరి.

(స్వ. వి.)



మూడవప్రణాళిక లక్ష్య లక్షణాలు

శ్రీ టి. సూర్యనారాయణరావు

గత పదేండ్లలో మనము రెండు ఐదేండ్ల ప్రణాళికలను ముగించుకున్నాము. ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీనే మూడవ ప్లాను ఆరంభించాము. దేశములో నలుమూలలా ఐశ్వర్యం నెలకొనాలంటే ఎవరికి తోచింది, చేతనైనది వారుచేసుకుపోతే చాలదు. అందరం అన్ని రంగాలలో ఒక ఆదర్శానికి కట్టుబడి పని చేయాలి. అదే "ప్రణాళిక" అన్నదాని కర్థం. ప్రణాళికా బద్ధంగా దేశం ముందుకు పోవాలని మనమేనాడో గ్రహించాం. కాని ఆచరణలో 1951 లోనే మొదటి ప్లాను మొదలెట్టాం. 1956లో ఆరంభమైన రెండవ ప్రణాళిక గత మార్చితో అంతమైంది. ఏప్రిల్ 1వ తేదీన ఈ మూడవప్లాను ప్రారంభమైంది. ఈ ప్లాను మనదేశపురోగతిలో కీలకమైందిగా భావిస్తున్నాము. అనగా ఈతర్వాతరాబోయే ప్లాను కాలాలలో సులభంగాను త్వరత్వరగాను అభివృద్ధి చెందేందుకు కావలసిన శక్తిసామర్థ్యాల నీవిదేండ్లలో సమకూర్చుకోవాలి. మరో మాటలో చెప్పాలంటే ఈ ప్లాను కాలంలో మనం ఆర్థిక జీవితంలో బాల్యదశను దాటి యౌవనదశలోకి వెళ్ళాలి.

ప్లాను యొక్క రూపురేఖలలో మొదట తెల్సుకోవలసింది లక్ష్యాలు. మూడవ ప్రణాళిక తలపెట్టిన కార్యాలు ఇవి :

1. ఈ ఐదేండ్లలో జాతీయాదాయం సాలీనా నూటికి ఐదువంతులు పైకి పోవాలి. ఈ అభివృద్ధి ముందు సంవత్సరాలలో గీరేట్లు ఉండాలి. 2. ఆహార ధాన్యాలలో స్వయంసమృద్ధిని సాధించాలి. అంతేగాదు మన పరిశ్రమలకు ఎగుమతులకు సరిపోయేటంతగా వ్యవసాయాభివృద్ధి జరగాలి. 3. భారీ కీలక పరిశ్రమలు బాగా విస్తృతం కావాలి. ఉక్కు, బొగ్గు, విద్యుత్తు యంత్రముల ఉత్పత్తి ఇతోధికంగా జరగాలి. పోను పోను దేశపరిశ్రమాభివృద్ధికి కావలసినహంగులన్నీ మనం స్వంతంగా తయారుచేసుకునేస్థితికి రావాలి. 4 మానవశక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవాలి. వుద్యోగావకాశాలు అన్ని ప్రాంతాలకు, అన్ని తరగతులకు వ్యాపించేలా చూడాలి. 5. ఆస్తి ఆదాయాలలో వివిధ తరగతుల మధ్య వ్యత్యాసం తగ్గిపోవాలి. ఆర్థిక శక్తి ఏ కొద్ది మందిగుప్పిళ్ళలో నోనియమితమైవుండకుండా ప్రజా బాహుళ్యానికంతకూ తగు రీతిని లభించాలి.

ఈ గొప్ప లక్ష్యాలను వదలివేసి చేయడం నేలవిడిచి సాముచేయడం వంటిది. సోషలిస్టు సమాజ నిర్మాణం మన ఆదర్శం. దీనికై ఒకవైపు నుంచి వ్యవసాయం, పరిశ్రమలు వుద్యోగావకాశాలు వీటన్నింటిలోను పెద్ద అభివృద్ధిని చూపాలి. రెండో వైపునుంచి ప్రణాళికల మూలముగా పెరుగుతున్న సంపద రైతాంగానికి కార్మికులకు ఇతర కష్టజీవులకు అందాలి. ప్రభుత్వం ముఖ్యమైన అన్ని రంగాలలోను ప్రవేశించి ప్రజల సౌకర్యాలను నానాటికి ఎక్కువచేయాలి. దీనికై ఈ సంవత్సరంలో ఈ రంగములో ఇంత కూడబెట్టుకోవాలి. ఇంత ఖర్చుచేయాలి. ఇంత ఉత్పత్తి జరగాలి అని ముందుగా నిర్ణయించుకోవాలి. ఆ ప్రకారం నడవాలి.

మూడవ ప్రణాళికా కాలములో మొత్తం 11,250 కోట్లు ఖర్చుజరుగుతుంది. ఇందులో 10,200 కోట్లు రూపాయల మేరకు నికరమైన పెట్టుబడి కావాలి.

అనగా పరిశ్రమలు కట్టడాలు ప్రాజెక్టులు మొ॥ నత్థిరాస్తులు ఏర్పడాలి. మిగతా 1000 కోట్ల చిలుకు దినవారి ఖర్చులకు నిర్వహణ కార్యాలకై ఖర్చుపుతుంది. అయితే ఈ 11 వేల కోట్ల మొత్తం ప్రభుత్వ రంగం ప్రయివేటు రంగం రెండు రంగాలలోను వ్యయంకాగలదు. ప్రభుత్వ పక్షాన 7250 కోట్లు ప్రయివేటు సాఖలో 4000 కోట్లు ప్రణాళిక పద్దులోకి వస్తుంది. ఇంతంత పెద్ద మొత్తాలు పెట్టుబడి తీయడం వల్ల ఆహార ధాన్యాలలో ఇప్పటి ఉత్పత్తిలో మూడవంతు ఎక్కువ కావాలి: అంటే ఇప్పటి 75 మిలియన్ల టన్నుల నుంచి 100-105 మొ॥ టన్నులవరకు పెరగాలి. ఇలాగే విద్యుత్తు నూటికి నూరుపాళ్ళు ఎక్కుకావాలి. యంత్ర పరికరాలు ట్రాక్టర్లు నాలుగువంతుల అభివృద్ధి చూపాలి. ఇట్లా ప్రతి రంగంలోను చెరకు నూనెగింజలు, ఎరువులు, బొగ్గు అల్యూమినియం మొదలైన వస్తువుల ఉత్పత్తి అవసరాలను అవకాశాలను అనుసరించి ఎక్కువ కావాలి. వీటిలో బాట కీలయంత్రముల తయ్యారీ సాంకేతిక నిపుణుల సంఖ్య కూడా పెరగాలి.

ప్రణాళిక మొత్తం వ్యయం 11250 కోట్లు. ఇందులో ప్రభుత్వ పక్షాన జరుగబోయే మొత్తం 7250 కోట్లు. అది వివిధ పద్దులక్రింద విభజింప బడింది. 1. వ్యవసాయం చిన్న తరహా నీటి సౌకర్యాలు కమ్యూనిటీ ప్రాజెక్టుల క్రింద 1025 కోట్లు రూపాయలు భారీ మధ్య రకం నీటివసతి ప్రాజెక్టులకు 650 కో. 37 విద్యుత్తుకు 925కో. 47 గ్రామ పరిశ్రమలు ఖనిజాలు 1500కో. 67 రవాణా సౌకర్యాలు వ. 145లకో. 77 సంఘ సౌకర్యాలు 1250 కో. ఇన్ వెంట 85 200కో. మొత్తం 7250 కోట్లు రూపాయలు.

ప్రైవేటు రంగంలో ముఖ్యంగా వ్యవసాయం. పెద్ద చిన్న పరోమలు. రవాణా,కట్టడాలు మొ॥ పద్దులక్రింద ఖర్చు వుంటుంది. మొత్తం ఈరంగంలో ప్రణాళికపేరిట వ్యయంకావలసింది 4000 కోట్ల రుపాయలు ప్రభుత్వ పక్షాన జరుగవలసిన వ్యయాలు కేంద్రం, రాష్ట్రాలు దాదాపు చెరిసగం పంచుకుంటాయి.

అయితే ఇన్నిరకాల పనులు చేయాలికదా వీటిలో ఏది ముందు, ఏది వెనుక అని ప్రశ్నించవచ్చు. నిజంలో చేయవలసినవి అనేకం వున్నా వాటిలో తారతమ్యంవున్నది. ప్రణాళికదృష్ట్యా ప్రథమస్థానం వ్యవసాయానికివ్వబడింది. తిండిగింజలు, ముఖ్యంగా గోధుమ, వడ్లు, పప్పుదినుసులు, వ్యాపారపంటలయిన ప్రత్తి చెరకు, నూనెగింజలు, జనపనార, పొగాకు,- ఇవి పుష్కలంగా పెంచే యత్నాలలో ఏలోటూవుండడానికి వీల్లేదు. ఈనాటికీ, స్వతంత్రం సంపాదించుకున్న 18ఏండ్లతర్వాత కూడాను అమెరికానుంచి గోధుమ, బియ్యం తెప్పించుకుంటున్నామంటే అది శోచనీయమైన విషయం ఈపరిస్థితిని సత్వరం దాటిపోవాలి. మనఆహారావసరాలకుసరిపోయి, పరిశ్రమలకు-వర్తుము చక్కెర, పొగాకు మొదలగువాటికి నిండుగా ముడిపదార్థాలను సప్లయి చేయాలి. అంతేగాదు, మనఎగుమతులకు కూడా సంపూర్ణ సహకారిగా వుండాలి. రసాయనికఎరువులు, మేలురకపు పనిముట్లు, నీటివనర్లు మొదలగు వ్యవసాయావసరాల్లో మంచి అభివృద్ధిని సాధించాలి.

వ్యవసాయంతర్వాత రెండవస్థానం పరిశ్రమలకు, రవాణాసౌకర్యాలకు ఇవ్వబడింది. ఉక్కు, విద్యుత్తు, నౌకా పరిశ్రమ, ఇంజనీరింగ్ శాఖలు,ఖనిజాభివృద్ధి, యంత్రముల తయారీ, ఇంకా రైలురవాణా మొ॥ పరిశ్రమలు దేశవిస్తృతంగా అభివృద్ధిఅయినప్పుడే జాతీయాదాయం,వుద్యోగావకాశాలు విస్తరిల్లుతాయి. ప్రపంచంలో ముందున్న దేశాలన్నీ పరిశ్రమలమూలంగానే ఉచ్చదశనందుకున్నాయి. కనుకమనం గూడా ఈమార్గాన్నే చేపట్టాలి.

వీటితర్వాత గమనించదగ్గవిషయం సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, వెనుకబడిన జాతులకు, బీదవారికి, వారిపిల్లలకు, కులమత వివక్షత లేకుండా చదువుచెప్పించాలి. నీటి వసతి, అంటురోగాలనిర్మూలన, పల్లెటూళ్ళకు పట్నవాససౌకర్యాలు కలుగజేయడంలోసామాన్యప్రజానీకానికిలోటుతీరేలాచూడాలి. ఈకార్యాలన్నిటికీదాదాపు1800కోట్ల రు.పైగా ఖర్చుపెట్టడానికి నిశ్చయమైంది. దేశవున్నతికి, ఐక్యతకు సాంఘిక సంక్షేమ కార్యాలే చిహ్నాలన్న సంగతిని మరువరాదు.

ప్లానుకు ప్రభుత్వం వైపునుంచి కావలసిన 7250 కోట్లు ఎక్కణ్ణించి రావాలి అనేది చాల ముఖ్యమయిన ప్రశ్న. మన దినవారి ఆదాయం, ఖర్చు జరిగిపోతుండగా అదనముగా ప్రణాళికకై పొదుపుచేసుకోవాలి. పన్నులు, ప్రభుత్వాధీనంలోనివిపరిశ్రమలు, ప్రజలనుండి అప్పులు, ఇతర ప్రభుత్వాస్తి పాస్తులనుంచి రాబడి- ఇవి సాధారణంగా ప్రభుత్వానికి డబ్బు తెచ్చే వనర్లు. ఇదిగాక ఇతరదేశాల నుండి అప్పు తెచ్చుకోవచ్చును. ముఖ్యంగా యంత్రాలను, విదేశీనిపుణులను తెచ్చుకోటానికి, మనదేశంలో లభించని ముడిపదార్థాలను దిగుమతి చేసుకోడానికి, ఇంకా ఆహారధాన్యాల కొరత పూర్తిచేసుకోవడానికి విదేశీ ఋణంతీసుకుంటున్నాము. అమెరికా రష్యా, ఇంగ్లండ్ వంటి మిత్రరాజ్యాలిప్పటికే కొండంత అండ మనప్లానులకిస్తున్నారు. కాని ఇన్నివైపులనుండి డబ్బు అందినా ప్రణాళికకు కావలసిన 7250 కోట్లు భర్తీకావడంలేదు. ఈకొరతను ద్రవ్యోల్బణం- లోటు భారీ బడ్జెట్ విధానంద్వారా పూర్తి చేయవలసివుంది. అంటేరిజర్వుబ్యాంకు నుంచి అప్పుతేవడం, నోట్లు అదనంగా ముద్రించడంవంటి మార్గాలను చేపట్టాలి. ఇప్పుడు చెప్పిన వివిధమార్గాల వివరాలు ఇవి: 1. పన్నులద్వారా- అదనంగా వేసేపన్నులు, ఇప్పటిరేట్ల ప్రకారం వచ్చేపన్నులలో మిగుళ్లు మొదలగునవి 2000 కోట్లు. 2. రైళ్ల ఆదాయంలోంచిభాగం, ఇతరప్రభుత్వ పరిశ్రమల నికరాదాయాలు, ప్రావిడెంటుఫండ్ మొదలగునవి:1100కోట్లు 3. ప్రజలనుండి అప్పులు. చిన్న మొత్తాలు, పెద్దమొత్తాలు కల్పుకుని- 1400 కోట్లు. 4. ఇతరదేశాలనుండి ఋణం: 2200 కోట్లు. 5 ద్రవ్యోల్బణం 550-కుల్లు 7250 కోట్లు. ప్రస్తుతం మనజాతీయాదాయములలో నూటికి 8,50 రు. పన్నులరూపంలో చెల్లిస్తున్నాం. ఇది ప్రణాళికాకాలంలో 11 శాతం వరకు పెరగాలి. ఈ సంవత్సరాల్లో ప్రభుత్వ వ్యయంవల్ల, వ్యవసాయం, ఎన్నోరకాల పరిశ్రమలు, వ్యాపారం, వుద్యోగావకాశాలు పెరిగేమాట తెలిసిందే. ఇందులోంచి హెచ్చుగా ప్రభుత్వ ఖజానాకు పన్నులందాలి. ప్లాను లక్ష్యాలు నెరవేరే జాతీయాదాయంలో 11 శాతంవరకు పన్నులవంతు పెరగవలసి వున్నదన్న మాట. ఈవిధంగా అదనపుపన్నులు 1650 కోట్లు. ఇప్పటి రేట్లప్రకారం చెల్లించే పన్నులలోంచి మిగుళ్ళు 850 కోట్లు- కుల్లు 2000 కోట్లు పానుకై అందాలి.

అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థలు మిగుళ్ళు-రైళ్ళు. తంతితపాలాశాఖ, రైలు పెట్టెలు. ఇంజన్‌ల తయ్యారీ, ఉక్కు, బొగ్గు, రసాయనిక ఎరువులు, భారీయంత్రాలు మొదలగునవాటి ప్రభుత్వం నడుపుతున్నది వర్తకుడు తనలాభాల విషయంలో ఎంతశ్రద్ధవహిస్తాడో, అంతశ్రద్ధను ప్రభుత్వంగూడా తీసుకోవాలి. ప్రావిడెంటు ఫండ్ వంటి వనర్లనుగూడా సమీకరించాలి ఈరకం మార్గాలనుండి ప్లానుకు రావలసిన మొత్తం 1000 కోట్లకు పైగావున్నది

వీటితర్వాత చెప్పుకోవలసింది ప్రజలనుండి అప్పులు ఎక్కువగా కష్టపడి సంపాదించి, తక్కువఖర్చు చేసుకుంటూ మిగుళ్ళను స్వంతంగా పెట్టుబడికి ప్రభుత్వానికిఅప్పుగాను ఇవ్వాలి రకరకాలైన ప్లాను పొదుపుబాండ్లను తీసుకుని చిన్నమొత్తాలుగా ప్రజలు 500 కోట్లకు పైగా ప్రణాళికకు సహాయపడాలి. వ్యాపార సంస్థలు గూడా ఇలాగే పెద్దపొదుపులకు సహాయపడి 850 కోట్లు సమకూర్చాలి మొత్తంఋణాలు 1400 కోట్లు, ఈ రీతిని ప్రణాళికఖర్చుకు అందాలి. పొదుపుపుద్యమంలో ప్రజలు వ్యాపార సంస్థలు, పుత్సాహంతో, పట్టుదలతో చేరిచాన్ని సఫలీకృతం చేయాలి.

ఇక ఇతర దేశాలనుండి అప్పులు: మనకిప్పుడు విదేశీ వ్యాపారంలో ఎగుమతులను మించిన దిగుమతులు జరుగుతున్నాయి. క్రొత్తక్రొత్త పరిశ్రమలకు, ప్రాజెక్టులకు విదేశీయంత్రాలు, సాంకేతిక నిపుణులు కావాలి. ఇంకా పారిశ్రామిక ముడిపదార్థాలు కావాలి.ఇదిగాక ఆహార ధాన్యాలలో కొరతను భర్తీచేసుకోవాలి. వీటన్నింటిని కల్పుకుంటే ఏ 3000 కోట్లకు పైగానో విదేశీ ఋణం మనకుకావలసినట్లు తేలుతుంది. ఈమధ్యనే ఎయిడ్ ఇండియా క్లబ్ అని ఒక అంతర్జాతీయ సంఘం ఒకటి ఏర్పడింది. అమెరికా, ఇంగ్లాండ్, జర్మనీ మొదలైన మిత్ర దేశాలు 1000 కోట్ల రు. లకు పైగా మనకు సహాయం చేయడానికి నిశ్చయించుకున్నారు. ఈమొత్తం ప్లాను మొదటి రెండు సంవత్సరాలకు సరిపోతుంది.మిగతా మూడేండ్లకు కూడ సరిపడే విదేశీ అప్పును సేకరించుకోలేకపోతే ప్లాను కార్యక్రమాలు నదిసముద్రంలో దెబ్బతింటాయి. కాని భారత దేశానికీనాడున్నటువంటిఅంతర్జాతీయ ప్రతిపత్తి చాలా గొప్పదిగనుక మనకు కావలసిన ఆర్థిక సహాయం లభించగలదనే విశ్వాసమున్నది.

ఇన్ని విధాలుగా ధన్నాని జమాయించినప్పటికి ప్రణాళికావసరాల్లో 550 కో.రు.ల లోటువస్తున్నది దీన్ని ఎట్లాభర్తీ చేయాలనేది గడ్డు సమస్యే. ప్రభుత్వం రిజర్వుబ్యాంక్ నుండి అప్పుల ద్వారానూ, అదనంగా నోట్లు అచ్చువేయడంద్వారానూ తదితర మార్గాల ద్వారానూ ఈ 550 కోట్లు సేకరించజూస్తున్నది. దీన్ని ద్రవ్యోల్బణము అంటారు. మొదటి ప్లానులో 400 కోట్లు, రెండవ ప్లానులో 1000 కోట్లు ఈ డెఫిసిట్ ఫైనాన్సింగ్ క్రింద తీసుకున్నాం. ఐతే ఈరకంగా సృష్టించే ద్రవ్యంవల్ల పరిశ్రమలు, ప్రాజెక్టులు, వ్యాపారం అభివృద్ధి కావచ్చునుగాని దాన్నంటుకుని కొన్ని నష్టాలుగూడా వున్నాయి. ముఖ్యంగా దీనివల్ల ధరలు ఎక్కువ అవుతాయి. ఈస్థితిని అరికట్టడానికి చాలాగట్టియత్నాలు చేయాలి. వుత్పత్తిని పెంచడం, దుర్వ్యయం తగ్గించడం, దుర్వ్యాపారస్థుల చర్యలను అరికట్టడం ముఖ్యం. వడ్డీరేట్లను అదుపులోపెట్టి, ఋణాల రూపంలో ప్రజలచేతుల్లోని అనవసర ధనాన్ని రాబట్టి ఈద్రవ్యోల్బణంయొక్క చెడు లక్షణాలని ఎదుర్కోవాలి.

గత రెండు ప్రణాళికలవల్ల మనం సాధించిందేమిటో కొంచెం చూద్దాం. జాతీయాదాయం 10,800 కోట్ల రు.ల నుండి 13,000 కోట్లవరకు పెరిగింది. ఇది మూడవ ప్లానువల్ల 17,000కోట్ల వరకు పెరగగలదని అంచనా. యీ దశాబ్దంలోనే మూడు పెద్ద ఉక్కు కర్మాగారాలేర్పడినాయి. భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్లలో. ఆహార ధాన్యం 50 మిలియన్ల టన్నులనుంచి 75 మి. టన్నులవరకు పెరిగింది. ఇది వచ్చే 5 ఏండ్లలో 100-105 మిలియన్ టన్నులవరకు పోవాలి. కమ్యూనిటీ డెవలప్ మెంట్ క్రింద వచ్చే రెండు 3 సంవత్సరాలలో దేశాన్నంతను తీసుకురాగలం. సహకార సంఘాలవల్ల దేశంలో సగంభాగము లాభంపొందగలదు. పదేండ్లక్రితం 3600 గ్రామాలు చిన్న పట్నాలు మాత్రమే విద్యుచ్ఛక్తి కలిగివున్నాయి.ఇప్పుడీ సంఖ్య 19,000 వరకు పెరిగింది.ఇలాగే రైలుపెట్టెలు ఇంజన్లు, నౌకానిర్మాణం, నూనెశుద్ధి ఇంకా ప్రజాసౌకర్యాలయిన స్కూళ్లు ఆస్పత్రులు మొ॥వన్నీ అభివృద్ధిచూపినాయి. ఈఅభివృద్ధి అడ్డంకుల్లేకుండా మున్ముందు ప్లానుకాలాలలో నిర్దేశించుచూడాలంటే ప్రజలలో చైతన్యం పట్టుదల ఉత్సాహం కావాలి. ఇటీవల ఏర్పడిన పంచాయతీరాజ్య వుద్యమం దేశమంతా ప్రాకి ప్రజలను కార్యోన్ముఖులచేయాలి. ఏవూరిప్రజలు ఆవూరి సంపదను కులాలకు గ్రూపులకు సంబంధం లేకుండా పెంపొందిచుకోవాలి దేశమంతా ఒక్కుమ్మడిగా ఎక్కువ ఉత్పత్తిమీద,కీలక,భారీ పరిశ్రమలమీద

(4 వ పేజి చూడుడు)

టెన్నిస్

ప్రపంచ ఖ్యాతి గాంచిన వింబుల్డన్ టెన్నిస్ పోటీలు యీరోజునుండే ప్రారంభమగును. అందులో భారత దేశం నుండి శ్రీయుతులు రామనాథ కృష్ణన్, నరేశ్ కుమార్, జె. ముఖర్జీ, ప్రేమ్‌జిత్‌లాల్, అక్తర్ అలీ, దావన్ పాల్గొంటున్నారు. క్రిందటి సంవత్సరం శ్రీ రామనాథ కృష్ణన్ అర్ధాంతిమ పోటీలో నిలబడి ప్రపంచ చరిత్రలోనూతనఅధ్యాయమునుతయారు చేశారు. యీ సంవత్సరం శ్రీకృష్ణన్ డబుల్స్‌లో ఛిలీ దేశస్తుడయిన శ్రీ ఆయలాను పార్టనర్‌గా తీసుకొని పాల్గొంటున్నారు.

నిరుటి సింగిల్స్ విజేత అయిన శ్రీ యన్. ప్రాజర్‌నుపైభాగంలోమొదటివానిగా "సీడ్" చేయడం జరిగింది. ఆతర్వాత శ్రీయుతులు ఆర్. వీవర్ (ఆస్ట్రేలియా), యన్. పెట్రాంజలి (ఇటలీ) ఆర్. ఎమర్సన్ (ఆస్ట్రేలియా), యమ్. సంతానా(స్పెయిన్) యల్. ఆయలా (ఛిలీ): ఆర్. కృష్ణన్ (భారత్) మరియూ మెక్లే [యున్] లను వరుసగా "సీడ్" చేయడం జరిగింది. పురుషుల డబుల్స్‌లో [1] శ్రీయుతులుఎవర్‌సన్. ప్రాజర్ [2] శ్రీయుతులు లావర్, మార్క్ [3] శ్రీయుతులు పెట్రాంజలి, ఓ. సిరోలా [4] శ్రీయుతులు అయలా, ఆర్. కృష్ణన్‌లను "సీడ్" చేయడము జరిగింది.

ఇప్పటివరకూ కొన్ని ముఖ్య దేశాలలో జరిగిన టెన్నిస్ పోటీల ఫలితాలను బట్టి

15 వ సంయుక్త వారం!

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: వీనారాయ్, అపారేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్- హైదరాబాద్
(కాచిగూడబస్‌స్టాండ్ వద్ద)

ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి

అత్యద్భుత సాహసోపేత ఘట్టములతో ప్రేక్షకుల ముగ్ధులజేయు మహత్తర గాథా చిత్రం

ఎస్, అండ్ పి. ఫిలిమ్స్:

ముసుగు వీరుడు

తారలు: రంజన్, సంధ్య, వీరప్ప, వింతగుర్రం, సంతానం, మ్యాజిక్ శునకం ఉషా.

సాయి, సుబ్బ లక్ష్మియొక్క నృత్యములు గేవాకలర్‌లో చూపబడును.

రాహత్ రీగల్
ముషీరాబాదు. ఖైర్తాబాదు.

ఆటలు: 6-30, 9-30 గం॥

30-6-61 నుండి: చిత్రా-సికింద్రాబాద్

మరియు తెలంగాణ ముఖ్య కేంద్రములలో.

—వాణీ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

జూన్ 29న గొప్ప విడుదల

11 అకాడమీ బహుమతులు పొందిన

ఎమ్. జి. ఎమ్స్:

బెన్‌హర్

(సినిమాస్కోప్ అండ్ టెక్నికలర్)

ప్రతి రోజు 2 ఆటలు: 5-00, మరియు 9-30.

ఆదివారము, సెలవు రోజులలో ఉ॥ 10-30 గం. ప్రత్యేక ఆట.

రేట్లు: రు. 3-50, 3 00, 1-80, 0-90.

రు. 3-50, రు. 3-00 తరగతులకు ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ సా॥ 6-00 నుండి 9-30 కు అడ్వాన్సు బుకింగ్.

ప్లాజా- సికింద్రాబాద్

(Screen) ఫోన్: 6555.

8 వ వారం!

గిరిజా పిక్చర్స్

ఋష్యశృంగ

(తెలుగు)

చిత్రా సికింద్రాబాద్. విజయలక్ష్మి అమీర్‌పేట. లక్ష్మి వరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30.

—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్త వారం!

సింధూర్ పిసిసిస్ సమర్పించు....

ఎవరుదొంగ?

తా: వి. సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప, రాజగోపాల్.

ప్రభాత్ రాజేశ్వర్ శ్రీనివాస్
హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటలు: 6-00, 9-30.

(Nima) —ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

3 వ సంయుక్త వారం!

మద్రాసు సినీ లేబరేటరీ సమర్పించు జూపిటర్స్:

కత్తిపట్టిన రైతు

తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి మధురం.

కమల్ అజంతా రాజరాజేశ్వరి
హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటలు:- 6-00 మరియు 9-30 గం.

Nima. —అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

మంగళవారం, జూన్ 27

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె. 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ వాద్య సంగీతం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 భగీరథ్ శర్మబృందం: భజన్ 1-15 ఎ. మాత్యూస్: వయొలిన్, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 భగీరథ్ శర్మ బృందం: భజన్. 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యసందిని, 6-30 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 మరాఠీశ్రోతలకు, 7-30 సుగమ్ సంగీత్, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ), 7-50 మూర్తి పూజాకీ పరంపరా ప్రసంగము (హిందీ) సీతారామ్ చతుర్వేది, 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 హిందూస్థానీ వాద్య సంగీతం, 9-00ఆం-వా, 9-15 ఉ.వా, 9-30 శాస్త్రీయసంగీత్, 9-45 భగీరథ్ శర్మ బృందం: భజన్, 10-00 హిందూస్థానీ వాద్య సంగీతం, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసారసమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎస్. పంకజం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా. 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-45 జానపదులు; నిలయ విద్వాంసుడు, 8-00 హైదరాబాదు ఎ వలె, 9-15 ఎస్. పంకజం, 9-30 హరికథ (విజయవాడ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని దేవీస్తుతి (కాళిదాస), 7-00 తె-వా, 7-15 త్యాగరాజకృతులు: రాధ, జయలక్ష్మి, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం స్త్రీల కార్యక్రమం. 1-30 వాద్యసంగీతం: క్లారినెట్, 1-50 తె-వా, 2-00ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యసందిని (హైదరాబాదు నుండి రిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-45 బొమ్మరిల్లు, పాటలు, 8-00 త్యాగరాజకృతులు: ఎమ్. బాలమురళీకృష్ణ, 8-30 కల్పలత-శ్రోతలు కోరినపాటలు 9-00 ఆం-వా, 9-15 పునశ్చరణ సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు, 9-30 హరికథ ముదపాక మల్లేశ్వరరావు భాగవతర్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. ——

శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారి జయంతి సభలు

మచిలీపట్నం, జూన్ 25

ఈనెల 7వ తేది సాయంత్రం 5గంటలకు ఆంధ్రకేసరి హాలులో శ్రీ అవుల కోటేశ్వర రావు గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను.

ఆసభలో శ్రీయుతులు సి. వీరభద్రరావు, పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి మున్నగువారు శ్రీ గోపాలకృష్ణయ్య గారు కాంగ్రెసుకు. దేశమునకు గావించిన అపారసేవను ప్రశంసిస్తూ, వారి గుణగణములను గురించి ఉపన్యసించిరి.

మునిసిపల్ పార్కులో డాక్టరు రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను.

శ్రీయుతులు కె. పి. మల్లిఖార్జునుడు, చిట్టా బాలకృష్ణ శాస్త్రి, నాయుడు నాగేశ్వరరావు, కోళ్ళ పర్తినరసింహారావు, యెల్లంరాజు వెంకట్రావు, సి. వీరభద్రరావు గార్లు, శ్రీ గోపాలకృష్ణయ్య గారి జీవిత చరిత్రను గురించి ఉపన్యసించిరి. శ్రీ వెంకట్రావుగారి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసెను.



ద్వితీయ ప్రణాళికా కాలములో ఉక్కు ఉత్పత్తి పరిశ్రమ విస్తృతికి చేపట్టబడిన కార్యక్రమాలవల్ల భారత దేశము ఉక్కు ఉత్పత్తి సంవత్సరమునకు 6 మిలియన్ల టన్నులకు పెరిగింది. తృతీయ ప్రణాళికాంతమునకు యీ ఉత్పత్తి 10 మిలియన్ల టన్నులకు పెంచబడును.

పై చిత్రములో ఎడమవైపున రూర్కెలా ఉక్కుపనుల ఫ్లాటు ఫర్నేసులలో నొక దానిని చూడవచ్చు. కుడివైపున జెంషెడుపూర్ టాటా ఐరన్ స్టీల్ వర్క్సులో ఉక్కుపనిలో నిమగ్నమై యున్న కార్మికుడు.

సముద్రజలాన్ని మంచినీరుగా మార్చుట

పురాతన కాలంనుంచి జరుగుతున్న ప్రయోగాల సాఫల్యం

ఫ్రీపోర్టు (టెక్సస్), జూన్ 25

ఇటీవల ఇక్కడ ప్రారంభోత్సవం జరిగిన ఉప్పునీటిని మంచినీరుగా మార్చే కొత్త ప్రయోగ యంత్రం యుగయుగాల పరిశోధన అభివృద్ధికి చిహ్నం.

సముద్రజలాన్ని భూలోకపు ప్రధానమైన అపారసంపదగా నాగరిక మానవుడు ఎప్పుడూ పరిగణిస్తూనే వస్తున్నాడు. అయితే సముద్రజలం లవణ భూయిష్టం కాబట్టి, దప్పిక తీర్చుకోటానికిగానీ, వ్యవసాయానికి గానీ, పరిశ్రమలకుగానీ నిరుపయోగమైనది కాబట్టి, సాగర జలసంపద అట్లాగే ఉండిపోయింది.

ఇటీవలి సంవత్సరాలలో సముద్రజలాన్ని మంచినీరుగా మార్చే ప్రయత్నాలకు ఫ్రీపోర్టు ప్రయోగయంత్రం తాజా నిదర్శనమని చెప్పవచ్చును. ఉప్పునీటినుంచి చౌకగా మంచినీరు తయారుచేయటంలో ఈ యంత్రం ద్వారా బాలూవరకు కృతకృత్యులైనారు. అయితే ఊరకపు ఇతర యంత్రాలకంటే ఈయంత్రపు శక్తి రెట్టింపు అయినప్పటికీ, దీనిలో తయారయ్యే మంచినీటిఖర్చు సహజ జలం ఖర్చుకంటే చాలఎక్కువగా ఉంటుంది.

మంచినీటిని తయారుచేయటానికి మనకు ఒక ఉత్తమపద్ధతి రూపొందినప్పుడు ఈయంత్రం "అత్యుత్తమమైన మాడల్-టి" యంత్రంగా కనుపించగలదని దీని ప్రారంభోత్సవంలో (జూన్ 21) దేశీయాంగ మంత్రి స్టూవర్టు ఎల్. యూడల్ చెప్పారు.

ప్రపంచంలో మంచినీటి సదుపాయాలు తగినంతగాలేవు. వున్నఅవకాశాలుకూడా దేశాలమధ్య సమంగా లేవు. ప్రకృతి వైవిధ్యంవల్ల కొన్ని దేశాలు తమశక్తినంతా మంచినీటి కోసమే వెచ్చించవలసివస్తున్నది. ఈ విషయంలో అభివృద్ధి తగినంతగాలేదు

ప్రపంచంలోని ఇట్టి "బెట్టదేశాలు" లో త్రాగేనీటికోసమే సతమతమవుతున్నప్పుడు వ్యవసాయం పరిశ్రమలు వృద్ధిచెందుతవనుకోవటం భ్రమ.

అమెరికా, తదితరకొన్ని దేశాలలో తగినంత మంచినీరు లభిస్తున్న కారణంగా ఇక్కడ సాంకేతిక, వ్యవసాయాభివృద్ధి అపారంగా జరిగింది. ప్రజల జీవన ప్రమాణం బాగాపెరిగింది. జనాభా నిరంతరాభివృద్ధి, ఆహార అవసరాలు పెరగటం, పరిశ్రమలు పెంపొందటంవల్ల మంచినీరు అపారంగా గల దేశాలు ఇతరులకు ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడినవి.

భవిష్యత్తులో అమెరికాలో సంభవించగల నీటికొరత విషయంపట్ల శాస్త్రవేత్తలు అధిక ఆసక్తి చూపుతున్నారు. పదిసంవత్సరాలలో అమెరికాలో నీటిసమస్య తీవ్రతరం కాగలదని కొందరు అంచనా చేస్తున్నారు. అందుకని గత రెండు మూడు సంవత్సరాలుగా ఉప్పునీటిని మంచినీరుగా మార్చే చౌక పద్ధతులు కనిపెట్టటానికి పరిశోధన ఉద్ధృతంగా జరుగుతున్నది.

అమెరికా శలైన్ వాటర్ కార్యాలయంవారు ఇటీవల జరిగినవాటిలో తొలి విజయవంతమైన ప్రయోగం ఫ్రీపోర్టు యంత్రం. ఈయంత్రానికి మెక్సికో సింధుశాఖనుంచి ఉప్పునీరు సరఫరా అవుతుంది. ఆఉప్పునీటినుంచి ఈయంత్రం చక్కని స్ఫటికమువంటి త్రాగేనీటిని అచిన్న బస్తీవాసులకు సప్లయిచేస్తుంది. ఇది 1,000గాలన్‌లకు ఒక్కడాలరు వ్యయంతో రోజుకు 10,00,000 గాలన్‌లు (38,00,000 లీటర్లు) మంచినీటిని ఉత్పత్తిచేస్తుంది. (1,000 లీటర్లకు 27 సెంట్లు ఖర్చవుతుంది) భారీయెత్తున నిర్మాణమవుతున్న ప్రపంచంలో కెల్లా అతిశక్తిమంతమైన మరొకయంత్రం ఉత్పత్తిచేసే మంచినీటికంటే ఫ్రీపోర్టు యంత్రంలో ఉత్పత్తిఅయ్యే నీటిఖర్చు సగంకంటే కొంచెం జాస్తిగాఉంటుంది.

వైజ్ఞానిక, సాంకేతిక పరిశోధనల ద్వారా ఈరంగంలో భవిష్యత్తులో అభివృద్ధి సాధించటానికి ఫ్రీపోర్టు యంత్రం శుభసూచన వంటిది. అంతేకాకుండా సముద్రజలాన్ని చౌకగా మంచినీరుగా మార్చటానికి శతాబ్దాలుగా జరుగుతున్నకృషికి ఈయంత్రం చిహ్నంవంటిది.

ఉప్పునీటిని మంచినీరుగా మార్చే మానవయత్నం 2000 సంవత్సరాల నాడే ప్రారంభమైంది. క్రీస్తుకుపూర్వం 850 సం॥నాడే కొన్నిగ్రీకుప్రయోగాలను అరిస్టాటిల్ పేర్కొని ఉన్నారు. క్రీస్తుకుపూర్వం 49వ సంవత్సరంలో జూలియస్ సీజర్ శాలూకు రోమన్ సైన్యాలు అలెగ్జాండ్రియాలో పురాతన సౌర బట్టీలతో ఉప్పునీటిని కాచి మంచినీరు తయారుచేసుకొన్నవట.

1567లో సర్ ఫ్రాన్సిస్ బేకన్ ఈసమస్యనుగురించి ప్రథమ ఎలిజబెత్ రాణితో చర్చించి తమ నౌకలు సముద్రంలో దీర్ఘకాలం ఉండేటందుకుగాను సముద్రజలాన్ని మంచినీరుగా మార్చే యంత్రాన్ని కనిపెట్టిన వాళ్ళకి 2,00,000 డాలర్లు బహుమతి ప్రకటించాడు.

1791 లో తామస్ జఫర్సన్-అమెరికా ప్రెసిడెంటు కాక పూర్వము-జాకబ్ ఐజాక్స్ కనిపెట్టిన ఒకయంత్ర ప్రయోగాన్ని చూచి, ఆ విషయము కాంగ్రెసుకు నివేదించారు.

"ఐజాక్స్ ఒక చిన్నకాబూజ్‌మీద తగరపు మూతగల ఒక కుండను అమర్చాడు. ఆకుండలోకి ఏటవాలుగా తగరపు గొట్టము పెట్టాడు. ఆగొట్టంగుండా కుండలోకి చన్నీళ్ళు వదుల్తాడు. ఒక మిశ్రమ ద్రవ్యాన్ని ఉపయోగించి 22 పైంట్ల (పైంటుకు 12 ఔన్సులు) ఉప్పునీటిని 4 గంటల్లో 22 పైంట్ల మంచినీరుగా వడకట్టాడు' ఆయన ఇందుకు ఉపయోగించిన మిశ్రమం ఏమిటో చెప్పలేదు..." అని జఫర్సన్ తననివేదికలో పేర్కొన్నారు.

మేధావి అయిన జఫర్సన్ "రహస్యంగా ఉంచబడిన మిశ్రమం" మినహా ఐజాక్స్ చేసిన విధంగా ఒక సొంత సన్నాహం తలపెట్టారు. ఈప్రయోగంద్వారా జఫర్సన్ 32 పైంట్ల సముద్రజలంనుంచి 32 పైయింట్లు మంచినీరు తయారుచేశారు. ఈపద్ధతి అధికవ్యయంతో కూడిన దైనప్పటికి ఉప్పునీటిని మంచినీరుగామార్చటంలో అమెరికా ఆసక్తికి జఫర్సన్ ప్రయత్నం అంకురార్పణ వంటిదని చెప్పవచ్చును.

గత కొలది సంవత్సరాలలో ప్రపంచ వ్యాప్తంగా పరిశోధన అభివృద్ధి చెందిన ఫలితంగా ఫ్రీపోర్టు యంత్రం అవతరించినది. రసాయన పరిశ్రమలలో ప్రయోగించే లాంగ్ ట్యూబ్ వర్టికల్, మల్టిపుల్ ఎఫెక్టు డిస్టిలేషన్ ప్రాసెస్ ఆధారంగా ఈ యంత్రం నిర్మాణం జరిగింది. శలైన్ వాటర్ కార్యాలయంవారు నిర్మిస్తున్న మరి వాటుగు యంత్రాలకు కూడా ఇదేసూత్రం అనువర్తింప జేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఇతర చోట్ల పనిచేస్తున్న 17 పెద్ద యంత్రాలనుకూడా యీ సూత్రం మీదనే నిర్మించారు.

ఉప్పునీటి లక్షణాలను ఇంతవరకు క్షుణ్ణంగా తెలుసుకోవటం జరుగలేదు. ఈవిషయములో మౌలిక పరిశోధన చేయటంమీద నూతనపద్ధతులు ఆధారపడి ఉంటవి. ఈవిషయంపైన వుడ్స్ హోటల్ టిమోథాగ్రాఫిక్ ఇన్‌స్టిట్యూషన్‌లో జూన్-జులైలో నెల రోజులపాటు విద్వద్గోష్ఠి ఒకటి జరుగుతుంది. ఉప్పునీటినుండి మంచినీరు తయారుచేయటానికి గల నూతన అవకాశాలు, పద్ధతులుగురించి ఈగోష్ఠిలో చర్చిస్తారు.

ఈలోగా సాంకేతిక శాస్త్రజ్ఞులు ఇప్పటి అవకాశాలనే వినియోగించుకొని ఫ్రీపోర్టుయంత్రాలకంటేచౌకగా మంచినీరు తయారయ్యే పద్ధతులను అన్వేషిస్తుంటారు. ఈక్రింది సంస్థలు ఈరంగంలో కృషిచేస్తున్నవి.

జెనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ "వైప్ ఫిలిం" వడపోత పద్ధతి కనిపెట్టింది. దీని యంత్రంలో 2ప్రధాన ట్యూబులు ఉంటవి. ఇంకా కారు పిండ్ షీల్డు వైపర్ వంటి ఒకసెట్టు బ్లేడులుఉంటవి. లోపలి ట్యూబును బ్లేడులు సాగదీస్తూ ఉంటవి.

ఈబ్లేడుల అంచునఉన్న సన్ననిరంధ్రాలు గుండా సముద్ర జలాన్ని లోపలకు పంపుచేస్తారు. ఈనీరు లోపలి ట్యూబు గోడలచుట్టూ గిలకొట్టుకొంటూ సన్నని ఫిలింమీదపడుతుంది' రెండు ట్యూబులమధ్యగల ఆవిరితో గోడ వేడెక్కుతుంది. ఈవేడి ఫిలిం నుంచి వచ్చే ఉప్పునీటి ఆవిరి చల్లని ప్రదేశంలోకి పంపబడుతుంది అక్కడ ఆవిరి చల్లబడి మంచినీరుగా మార్పు చెందుతుంది.

నెగేవ్ ఎడారిలో ఇజ్రాయేల్‌కి మంచినీరు సరఫరా చేస్తున్న యంత్రాలలో ఫెయిర్ బ్యాంక్స్ విట్నీకార్పొరేషన్ నీటిని గడ్డకట్టించే పద్ధతులను ప్రయోగిస్తున్నారు ఈపద్ధతి కనిపెట్టిన ఘనత ఇజ్రాయేలీ శాస్త్రవేత్త అలెగ్జాండర్ జార్జిన్‌కి దక్కింది. ఈయన 1947లోరష్యానుంచివలసవచ్చినవారు

ఈపద్ధతి పురాతన కాలంనాటిది. సముద్రజలం గడ్డకట్టినప్పుడు ఆమంచుగడ్డలో ఉప్పు ఉండదు. ఈపద్ధతిలో చల్లని సముద్ర జలాన్ని వాక్యూమ్ టాంకులో పడేట్టు చేస్తారు. ఇందులో కొంత నీరు ఆవిరిగా మారి కండెన్సరులో పడి మంచినీరు అవుతుంది. వాక్యూమ్ టాంకులో చల్లబడినకొంత నీరు చల్లబరచటంవల్ల గడ్డకట్టుకుపోతుంది. ఇది టాంకు అడుగుకుచేరి అక్కడ మిగిలిఉన్న మంచుగడ్డలో కలుస్తుంది. అక్కడ వడపోత ద్వారా నీటిని మంచుగడ్డను విడదీస్తారు. తర్వాత మంచు కరుగుతుంది.

ఫ్లా-నో కంపెనీ మరొక ఫ్రీజింగ్ పద్ధతి పరీక్షిస్తున్నది. దీనిలో సాల్టు వాటర్, బుచేన్-మిక్చర్ ఉపయోగిస్తారు.బుచేన్ సముద్ర జలంఫ్రీజింగు పాయింటు ఉష్ణోగ్రత కంటే కొంచెం తక్కువ ఉష్ణోగ్రతలో మరుగుతుంది. కాబట్టి నీటిని గడ్డకట్టించటానికి మంచు కరిగించటానికి ఈమిశ్రమాన్ని ద్రవరూపంలోనూ, వాయురూపంలోనూ వాడుతున్నారు. ఈరెండింటి ఉష్ణోగ్రతలలో వ్యత్యాసం తక్కువకాబట్టి ఈపద్ధతి పనిచేయడానికి అదనముగా స్వల్పమైన శక్తి సరిపోతుంది.

సీరాక్యూజ్ యూనివర్సిటీలో రసాయనాలు వేయటంద్వారా ఉప్పునీటినుంచి ఉప్పును వేరుచేయడానికి మరొక పద్ధతి కనిపెడుతున్నారు. ఈ ప్రక్రియవల్ల మంచినీరు ఘన రూపంలో స్ఫటికంలాగా వస్తుంది. ఈఘన పదార్థాన్ని కలిగించినట్లయితే ఇందులో వాడిన రసాయనం నీటినుంచి వేరుపడుతుంది. అట్లావేరైనరసాయనాన్ని మళ్ళా మళ్ళా ఉపయోగించవచ్చును

ఉప్పునీటినుంచి మంచినీరుతయారు చేసే అనేక పద్ధతుల్లో బయొలాజికల్ పద్ధతి కూడా ఒకటి. అల్గా-అనే అతి సూక్ష్మ మొక్కలు సముద్ర జలంలోని ఉప్పునుకొంతవరకు విరిగేట్టు చేయగలవని కాలిఫోర్నియా యూనివర్సిటీ (లాస్ ఏంజెలెస్)లో జరిగినపరిశోధనల వల్ల తేలింది.ఈపద్ధతివిజయవంతమైనట్లయితే ఆచరణ సాధ్యమైనట్లయితే వేడిమి, రిఫ్రిజిరేషన్ వంటి ఇతరశక్తి అవసరం లేకుండానే ఉప్పునీటినుంచి మంచినీరు తయారుచేయవచ్చును. నేడు శాస్త్రవేత్తలు సాగిస్తున్నకృషి ఉప్పునీటినుంచి మంచినీరు తయారు చేసే పద్ధతి కనిపెట్టడానికి కాదు. ఇందుకు చౌక పద్ధతి కనిపెట్టటము ఈనాటి వీరి లక్ష్యం. ఇందుకు శాస్త్రవేత్తలు అహరహం శ్రమిస్తున్నారు. ఈకృషిలో సాధించే ప్రతి విజయమూ అది ఎంత స్వల్పమైనదైనా అపార సముద్ర జలలనుంచి మానవజాతికి అత్యావశ్యకమైన మంచినీటిని సంపాదించటానికి దేశ దేశాలు సాగిస్తున్న బృహత్తర కృషిలో ఒక ముందడుగు కాగలదు. ఈవిశ్వవరుణ యజ్ఞానికి ఒక సమిధ అవుతుంది.

జెకోస్లావేకియా ప్రభుత్వంలో మార్పులు

ప్రేగ్, జూన్ 25

జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీలోను, ప్రభుత్వములోను ఉన్నతస్థాయిలో మార్పులు జరిగినట్లు జెకోస్లావేకియా అధికార వార్తా సంస్థ సెట్కా నిన్నఇచట ప్రకటించింది.

ఈ మార్పులో ఆంతరంగిక మంత్రి శ్రీ రుడాల్ఫ్ బారక్ తొలగించబడినాడు. ఆయన స్థానంలో యింతవరకు వ్యవసాయ మంత్రిగానున్న లుబోమిర్ స్ట్రౌగల్ నియమింపబడ్డాడు. పాలకేంద్ర కమిటిలో ఈయన స్థానంకోల్పోయాడు. బారక్ ఆంతరంగిక మంత్రి పదవిని కోల్పోయినా ఉపముఖ్యమంత్రిగా నున్నారు.

కేంద్ర కమిటి కార్యదర్శిగామన్న వర్టిస్‌లవ్ క్రుటి వ్యవసాయ మంత్రి అయ్యాడు. ఈయన కార్యదర్శిగా లేకున్నా పార్టి సెక్రెట్రియేట్‌లో మాత్రమున్నాడు. కేంద్ర కమిటికి డ్రహామిర్ కోల్డర్ జూన్ 22 నుండి ప్రమోట్‌చేయబడ్డాడు. పార్టి ముఖ్యపాలిట్ బ్యూరోకు ఈయన మరియు బ్రూనోకోయిలర్ ఆల్టర్నేటు సభ్యులుగా నుంటారు.

పార్టి సెకరెట్రియేట్ సభ్యత్వానికి, కేంద్ర కమిటి కార్యదర్శి పదవికి వాక్‌లవ్ స్లావిక్ ఎన్నుకోబడినాడు.

ఈ మార్పులేకాక మరికొన్ని మార్పులుకూడ జరిగినవి. ముందు కూడ మరికొన్ని జరిగే అవకాశమున్నట్లు వార్తా సంస్థ ప్రకటించింది.

నేటి రాత్రి

బాల్యస్నేహమును భక్తిరసముగా చిత్రించిన పౌరాణిక చిత్రం

తా॥ కన్నాంబ, సి. యస్. ఆర్. రఘురామయ్య, ముక్కామల

సాగర్- హైదరాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30

అలంకార్- సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30

రామా- వరంగల్.
జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

20 వ సంయుక్త వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

సస్సురాల్

రాయల్- హైదరాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30

ప్యారడైజ్- సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30.

9 వ వారం:
రమేష్- నిజామాబాద్

8 వ వారం: రీగల్ లాతూర్.

5 వవారం!
చంద్రకాంత్ లక్ష్మి
రాయ్‌చూర్. నాందేడ్.

8 వ వారం!
సైదియా- భారంగాబాద్

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

నేటి నుండి 29 గురువారం వరకు రోజు

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు

వి. వి. ఎమ్. వారి

నాగుల చవితి (తెలుగు)

జమున, జానకి, పద్మనాభన్.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.

"వ్యక్తిగతము"

"మీకు కానుకల సమస్య వున్నదా? ఖైరతాబాద్‌లో గల నిర్మల్ ఇండస్ట్రీస్‌ని దర్శించండి. అక్కడ అందమైనవి, ఉపయోగకరమైనవి కానుకలుగా పనికి వచ్చేవి యెన్నో వస్తువులున్నవి. అవి మీ అభిరుచికి, మీరు పెట్టగల ఖరీదుకి తగి వుంటవి కూడ. మా "కొత్తగా వచ్చిన వస్తువుల" కౌంటర్ మీకు ఆహ్లాదం కలిగించటం తథ్యం."

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 811 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘికజీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

ఢిల్లీ ఇంజనీరింగ్ కళాశాల

భారత - బ్రిటన్ దేశాల సహకారానికి నిదర్శనము

లండన్, జూన్ 25

ఢిల్లీలో ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాల వచ్చే నెలలో ప్రారంభమవుతుంది. కొలంబో-సాంకేతిక సహకార పథకము ప్రకారము బ్రిటన్ సహాయపడుతున్న భారతదేశములోని పెద్ద శిక్షణ కేంద్రములలో ఇదొకటి యునైటెడ్ కింగ్డమ్‌నుంచి ఈ కళాశాలకు వచ్చే పదిమంది-లేదా ఇంకా ఎక్కువ మంది అధ్యాపకుల ఖర్చూ, ఇద్దరు వర్క్‌షాప్ సూపర్వైజర్ల ఖర్చూ అయిదు సంవత్సరాలపాటు యునైటెడ్ కింగ్డమ్ ప్రభుత్వము భరించుతుంది. పరికరముల రూపములో ఇంకో రు. 39,88 లక్షలు ఇస్తారు. బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్య, బ్రిటన్‌లోని నాలుగు వృత్తిశిక్షణ కళాశాలల సహకారముతో పరికరములు సమకూర్చి అవుతవి.

అధ్యాపకులలో ఎక్కువ మందిని భారతప్రభుత్వము సంతరించుతుంది. స్థానికముగా దొరికే పరికరములను సమకూర్చి కళాశాలకు భవనములను భారత ప్రభుత్వము నిర్మించుతుంది 280 ఎకరముల స్థలములో నిర్మించుతున్నారు కళాశాల భవనములను. సంప్రతిపులకోసము యునైటెడ్ కింగ్డమ్‌కు వెళ్ళేముందుకళాశాల భవనములను భారతదేశములోని యునైటెడ్ కింగ్డమ్ హైకమీషనర్ సర్ పాల్ గోత్-బూత్ చూచారు. భారత ప్రభుత్వ శాస్త్రవిజ్ఞానం, సాంస్కృతిక వ్యవహారాలశాఖ కార్యదర్శి, భారత శాస్త్ర వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనల మండలి డైరెక్టరు జనరల్ ఆచార్య ఎమ్. ఎస్. థాకర్ ఆహ్వానముపై ఆభవనములను చూచేందుకు వెళ్ళారు యునైటెడ్ కింగ్డమ్ హైకమీషనరు. కళాశాల పాలకవర్గమునకు ఆచార్య థాకర్ అధ్యక్షులుఇప్పుడు.

బోధనాంశములు

ఎలెక్ట్రికల్, మెకానికల్, సివిల్, కెమికల్ ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ టెక్నాలజీలలో యీ కళాశాలలో ప్రస్తుతము అండర్ గ్రాడ్యుయేట్ పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులుంటవి. సౌకర్యములుసమకూరినతరువాత ఇతరవిభాగములుఏర్పాటుఅవుతవి.

1959లో భారతదేశానికి వచ్చినప్పుడు కళాశాల భవనాలకు ఎడింబరో ప్రభువు శంకుస్థాపన చేశారు. భారతదేశములోని ప్రజల స్థితిగతులను బాగుచేసే కృషిలో యీకళాశాల ప్రముఖ పాత్ర నిర్వహించే అవకాశం కలదని ఆసందర్భములో ఎడింబరో ప్రభువు అన్నారు.ఆచరణలోకి తీసుకురావడానికి సిద్ధముగా ప్రపంచములో ఆమేయజ్ఞాన సంపద ఉన్నది. ఇంజనీర్లూ, సాంకేతిక నిపుణులూమాత్రమే ఆపని చేయగలరు" అన్నారు.

ప్రజల స్థితిగతులను బాగుచేసే కృషిలో సహాయపడడమే లక్ష్యంగా గల కొలంబో ప్రణాళిక ప్రకారము సాంకేతిక విద్యాశిక్షణ కేంద్రములతో సహా భారతదేశములో అనేక పథకములకు బ్రిటన్ సహాయపడినది.

జాతీయ పరిశోధనాలయాలు:- భారతదేశములోని జాతీయ పరిశోధనాలయాలలో చాలావాటికి, ముఖ్యముగా జమ్‌షెడ్‌పూర్‌లోని నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ, మైసూరులోని సెంట్రల్ ఫుడ్‌టెక్నలాజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, పూనాలోని సెంట్రల్ వాటర్, పవర్ రిసెర్చి స్టేషన్‌కూ యునైటెడ్ కింగ్డమ్‌నుంచి పరికరములు సప్లయి అయినవి. వాటి నిపుణులు కొలంబో ప్రణాళిక ప్రకారము యునైటెడ్ కింగ్డమ్ లో శిక్షణ పొంది వచ్చారు. బీహార్-ధన్‌బాద్‌లోని సెంట్రల్ ఫ్యుయల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌కూ ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్‌కూ, సెంట్రల్ మైనింగ్ రిసెర్చి స్టేషన్‌కూకూడా నిపుణులనూ పరికరములనూ యునైటెడ్ కింగ్డమ్ నుంచి సప్లయి చేయడము జరిగినది.

కొలంబో ప్రణాళిక ప్రయోజనములను పొందిన మరొక సంస్థ పశ్చిమ బెంగాల్, ఖరగ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బ్రిటన్‌లో శిక్షణ పొంది వచ్చిన అధ్యాపకులలో కొందరిని బ్రిటన్‌నుంచి వచ్చిన కొంత మంది అధ్యాపకులనూ ఆవిద్యాకేంద్రములో నియమించారు. అద్యతన భావిలో కొలంబో ప్రణాళిక ప్రకారము ఆ సంస్థకు పరికరములు సప్లయి అవుతవి.

ఢిల్లీలోని వల్లభభాయ్ పటేల్ చెస్టు ఇన్‌స్టిట్యూట్, పాట్నాలోని బొటానికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ వంటి ప్రత్యేకసంస్థలకుకూడా బ్రిటన్ నుంచి పరికరములు సప్లయి అయినవి.

అలెగ్జాండరు నాటక ప్రదర్శనం

హైదరాబాద్, జూన్ 25

ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంఘ సభ్యులు యీనెల 28 వ తేదీ సాయంత్రం 7 గంటలకు రాంకోట్‌లోని సరోజినీదేవి హాలులో మధురశ్రీ రచించిన అలెగ్జాండర్ తెలుగు నాటకాన్ని ప్రదర్శిస్తారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్య అధ్యక్షత వహిస్తారు.

పాఠశాల భవనం ప్రారంభోత్సవం

జిన్నారంలో జిల్లా కలెక్టర్ చే

మహబూబ్‌నగర్, జూన్ 25

దేవరకొండ పంచాయతీ సమితి బ్లాక్‌కు చెందిన జిన్నారం గ్రామంలో కొత్తగా నిర్మించబడ్డ 2 గదుల పాఠశాల భవనమునకు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ సయ్యద్ ఖాజామహబూబ్ హుస్సేన్ యీనెల16న ప్రారంభోత్సవము చేశారు. ఆయన చేసిన ప్రసంగంలో విద్యాభివృద్ధి పంచవర్ష ప్రణాళికలలో ప్రధాన స్థానమాక్రమిస్తున్నదని దీనిని గ్రామీణులు గమనించి తమబిడ్డలను సక్రమంగా బడులకు పంపాలని సలహాయిచ్చారు. ప్రతిపల్లెలోను పాఠశాలను నెలకొల్పవలసిన అవసరము కలదని కలెక్టరు అన్నారు. తత్పశ్చాత్ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కె.కె. రెడ్డి ప్రసంగించారు.

సభకు అధ్యక్షతవహించిన శ్రీమతి లక్ష్మీదేవమ్మ ఎం.ఎల్.ఏ చేసిన ఉపన్యాసంలో ప్రతి గ్రామంలోను పాఠశాల వుండవలసిన అవసరాన్ని దానివల్లకలిగే లాభాలను గ్రామస్తులు గుర్తించాలనిఅన్నారు. ప్రారంభోత్సవానికిముందు జిన్నారంగ్రామ పంచాయతీ అధ్యక్షురాలు శ్రీమతిచిన్నమ్మ ఆహూతులకు స్వాగతం చెప్పారు. అక్కడ గ్రామ సేవక్‌గా వ్యవహరిస్తున్న శ్రీ గురుమూర్తి స్థానికుల సహాయ సహకారములతో యీ పాఠశాల భవనాన్ని నిర్మించటం పూర్తి చేయకలిగినట్లు తెలుస్తున్నది.

మహబూబాబాద్ పంచాయత్ ఉద్యోగుల సంఘం

మహబూబాబాద్, జూన్ 25

మహబూబాబాద్ తాలూకాకు చెందిన గ్రామపంచాయతీబోర్డు ఉద్యోగులు నిన్న ఇక్కడ శ్రీఎస్.చెల్లయ్య (పెద్దముప్పారం) గారి అధ్యక్షతన సమావేశమై, తమఉద్యోగ విషయాలను, కష్ట నష్టాలను వెల్లడిచేయుటకొరకై ఒకయూనియన్ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ యూనియన్‌కు రాజకీయాలతో ఏవిధమైన సంబంధాలు ఉండవు. ఈసందర్భమున కార్యవర్గ ఎన్నికలు నిర్వహింపగా శ్రీయుతులు ఎమ్.లచ్చయ్య (జలపాల)అధ్యక్షులుగను, కె. రాములు (కొరివి) ఉపాధ్యక్షులుగను ఎస్.చెల్లయ్య(పెద్దముప్పారం) ప్రధాన కార్యదర్శిగను, జి. వెంకటరామనరసయ్య (ఇంగుర్తి) సమితి కార్యదర్శిగను, ఎస్. ముత్తారెడ్డి (ముంగలేడు) కోశాధికారిగను మరియు ఏడుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు. 5 గురు సభ్యులతో ఒక సబ్ కమిటీని కూడ ఏర్పాటుచేసి జిల్లాపంచాయతిఅధికారి(వరంగల్లు)కు తమ కష్టనష్టాలనువివరిస్తూ ఒకమెమొరాండం సమర్పించడానికి అధికారాన్నిస్తూ యీ సమావేశం తీర్మానించింది.

నిర్బంధ ప్రాథమిక విద్యావారం

మానుకోటలో

(మా.వి)

మానుకోట, జూన్ 25

నిర్బంధప్రాథమిక విద్యా వారోత్సవాల సందర్భంలో యిక్కడ భారీ యెత్తున నిర్వహించబడ్డ కార్యక్రమాలలో స్థానిక విద్యాసంస్థలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తలిదండ్రులసంఘ సభ్యులు, పౌరులు పాల్గొన్నారు. మొన్నసాయంత్రం కేంద్ర ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఉత్సవ సభకు ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. నత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ కె. సత్యనారాయణరావు, డా॥ గోపాలరావు, శ్రీ కె.వి.వి జి. కృష్ణమూర్తి ప్రభృతులు సభలో ఉత్సవ లక్ష్యాలను చెప్పి, యీవారంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలద్వారా సాధించిన విజయాలను సమీక్షించారు. శ్రీ చంద్రయ్య (ఉపాధ్యాయుడు) వాటివివరాల నందజేస్తూ నివేదికను సభకు అందజేశారు.

సభాధ్యక్షులు శ్రీసత్యనారాయణరావు యీఉద్యమ ఉద్దేశ్యాలను వివరించి భవిష్యత్ కార్యక్రమాన్ని పేర్కొని యిది జయప్రదం కావడానికి ప్రజలతోడ్పాటుఅవసరమన్నారు. శ్రీయం. నరసింహారెడ్డి వందన సమర్పణచేశారు.

బ్రిటన్‌నుంచి ఎగుమతుల పెరుగుదల

1960లో బ్రిటన్‌నుంచి విదేశీయులకు జరిగిన సగటు ఎగుమతుల కంటే ఈయేడు మొదటి అయిదు నెలల్లో నూటికి 2 1/2 వంతులు పెరిగినవి. మే నెలలో పౌ 29,89,00,000 ల విలువగల సరుకులు విదేశాలకు ఎగుమతి అయినవి. దిగుమతులు పౌ 39,46,00,000 లు మే నెలలో ఎగుమతులకూ దిగుమతులకూ తేడా పౌ 8,21,00,000 ఏప్రితీ లో యీ తేడా పౌ2,39,00,000 ఇంత ఎక్కువ తేడాకు కారణము లండన్ రేవు కార్మికుల సమ్మె.

నగర వార్తలు

క్రిమినల్ కోర్టు సిబ్బందిపై కుంకుళ్ళ దొంగతనం కేసు

నగర క్రిమినల్ కోర్టులోని ఒక డిప్యూటీ నాజర్ అసదుల్లాహుస్సేన్ అనే ఆసామిని ఆక్కడేపనిచేసే మరో ముగ్గురు ఉద్యోగులను కుంకుడుకాయలను కోర్టు ఆవరణలో నుంచి దొంగిలించుకుపోయి అమ్ముతున్నారని వారిపై పెట్టిన ఈ నేరమును నగర రెండవ మేజిస్ట్రేట్ శ్రీ జగన్నాథరావు విచారణ చేస్తున్నారు.

ఈ నెల 16న నగర పోలీసు అధికారులు యీ నలుగురిపై యీ సందర్భంలో కేసు పెట్టారని అరెస్టుచేసినప్పుడు వారివద్ద నబ్బు ముక్కల అమ్మకం బాపతు రూ. 28లు సొమ్ము వశపరచుకొని దానిని కోర్టుఖాతాలో జమకట్టారని తెలుస్తున్నది.

మహారుద్ర యాగం

ఫీల్‌ఖానాలో యీనెల 26వ తేదీ సోమవారంనుంచి వచ్చేనెల 6 వ తేదీ గురువారంవరకు అష్టగ్రహ కూటాన్యరిష్టనివారణపూర్వక విశ్వ కళ్యాణార్థమై శ్రీ రుద్ర యాగ మహోత్సవము నిర్వహించబడుతుంది. శృంగేరీ పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య స్వాముల వారి సమక్షంలో యీ క్రతువు ప్రారంభమవుతుందని తెలుస్తున్నది.

రివరెండ్ బ్రిట్టోకు వీడ్కోలు

లిటిల్ ఫ్లవర్ హయ్యర్ సెకండరీ హైస్కూలుప్రిన్సిపాల్ రివరెండ్ బ్రదర్ జాన్ డి బ్రిట్టో లక్నోకు బదిలీ అయి వెళ్ళుతున్న సందర్భంలో సంస్థ సిబ్బంది, విద్యార్థులు ఘనముగా వీడ్కోలు యిచ్చారు. ఆయన కు విద్యార్థులు సిబ్బంది అనేక కానుకలు అందచేశారు. రెవరెండ్ బ్రిట్టోతనకు జరిపిన సత్కారానికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి వద్దకు సహకార బ్యాంకుల సిబ్బంది రాయబారం

హైద్రాబాద్, జూన్ 25

హైద్రాబాదు కేంద్ర సహకార భూమి తనఖాబ్యాంకు ఆంధ్రసహకార భూమి తనఖాబ్యాంకులలో పని చేసే సిబ్బందికి లభిస్తున్న వేతనాలలో విశేషమైన వ్యత్యాసాలు బాగా కనపడుతున్నాయని, రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి అందచేసిన మెమొరాండంలో పేర్కొనబడినది దానిలో బ్యాంకులకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలను 1956-57నుంచి 1960-61 వరకు సమీక్షించబడినవి.

ఆర్థిక మంత్రి యీ సందర్భంలో తననుకలుసుకొన్న బ్యాంకుల సిబ్బంది ప్రతినిధులు చెప్పినవివరాలను సావధానముగా విని వాటిని పరిశీలించగలనని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ రాయబార వర్గంలో ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు డా॥ రాజబహదూర్ గౌడ్ యం.పి. శ్రీ కె.ఎస్.నారాయణ శ్రీ కె.కె.దీక్షిత్, శ్రీ ఎస్. ఆర్. పావర్ కలరు.

కృష్ణాజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులుగా శ్రీ నరసింహారావు ఎన్నిక

హైద్రాబాదు, జూన్ 25

కృష్ణా జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు ఎన్నికైనారు. దుబ్బాక పంచాయత్ సమితి అధ్యక్షులుగ శ్రీ సోమేశ్వరరావు, హుజూర్ నగర్ సమితి అధ్యక్షులుగ లింగగిరి సర్పంచ్ శ్రీ ఆర్. ఎం. ఎ. అప్పారావు గారలు ఎన్నుకోబడినట్లు కూడ యిచటికి సమాచారం మందింది.

ఢిల్లీకి బ్రిటిడాడ్ ప్రధాని ఆగమనం

న్యూఢిల్లీ, జూన్ 25

బ్రిటిడాడ్ ప్రధాని డా॥ ఎరిక్ విలియమ్స్ భారత ప్రభుత్వ అతిథిగా వారంరోజులకై నేటి ఉదయం యిచటికి వచ్చారు. విమాన కేంద్రంలో ఆయనకు విదేశీయాంగ ఉప మంత్రి శ్రీ మతి లక్ష్మీ మీనన్ స్వాగతం చెప్పింది.

వెస్టుఇండీస్ రాజ్యాంగసంఘసమావేశంలో పాల్గొనుటకు లండన్ వెళ్లిన డా॥ విలియమ్స్ స్వదేశానికి తిరిగి వెళ్లుతూ భారత దేశ దర్శనార్థం యిచటికి వచ్చారు.

భారతదేశాన్ని దర్శించుటయెంతో సంతోషంగా యుందని, యూరోపు కామన్ మార్కెట్‌లోకి ఇంగ్లాండు ప్రవేశం తత్పరిణామాలను గూర్చి శ్రీ నెహ్రూతో చర్చిస్తానని విమానాశ్రయంలో డా॥ విలియమ్స్ చెప్పారు.

లేఖావళి

గుడివాడ ఇ. ఎఫ్. జి. యం. హైస్కూలు

ఆర్యా!

ఈ హైస్కూలులో 20 మంది ఉపాధ్యాయులును 560 మంది విద్యార్థినీ విద్యార్థులును ఉన్నారు. ఈ హైస్కూలు టౌన్నపాడుకు సమీపముగా ఉన్నది. చుట్టు ప్రక్కల అనేక గ్రామాలనుంచి వచ్చి యీ హైస్కూలులో చదువుకొనుచున్నారు. ఇది యొక పెద్ద హైస్కూలు, కొన్ని కారణాలవల్ల ప్రభుత్వం వారు మూడు మూసాలక్రింద టనే రద్దుపోటీసు ఇచ్చారు. జూన్ 16 వ తేదీని ఈ హైస్కూలు రద్దయి పోయింది.

ఈసెంటరులో హైస్కూలుఉండడం చాలా అవసరం. ఇది గమనించి హైస్కూలును నడపడానికి ఒకసంఘం ఇటీవల పర్మిషన్ కొరకు ప్రయత్నిస్తున్నది. కాని ఇంకా పర్మిషన్ రాలేదు. పర్మిషన్ రానిచో ఉపాధ్యాయులును, విద్యార్థినీ విద్యార్థులును అనేక కష్టాల పాలు గావలసివస్తుంది. కనుక ప్రభుత్వంవారు జాగు చేయకదయతో పర్మిషన్ ఇచ్చి వారి కష్టాలను తొలగించుట సముచితము.

ఇట్లు,

కోగంటి దుర్గా మల్లికార్జునరావు

పామర్రు.

విదేశాలలో పశుగణాభివృద్ధికి బ్రిటన్ సంస్థసహాయము

లండన్, జూన్ 25

పలుదేశములలోపశుగణాభివృద్ధికి బ్రిటిష్ సేమిన్ లిమిటెడ్ సంస్థ సహాయపడుతున్నది. కృత్రిమ సంపర్క సాధనములను విరివిగా విదేశములకు ఈ సంస్థ ఎగుమతి చేస్తున్నది. బ్రిటన్‌లోని జాతీయ పశుపోషకుల సంఘం, పాల మార్కెటింగ్ బోర్డు, ప్రైవేట్ సంస్థలూ కలిసి క్రిందట సంవత్సరము యీ సంస్థను ఏర్పాటు చేసినవి. ఈ సాధనముల సహాయముతో 1960-61 లో ఇంగ్లండ్, వేల్స్‌లలో 20 లక్షల పశువులకు కృత్రిమ జీవోత్పత్తి జరిగినది.

హైద్రాబాదు హిందీ ప్రచార సభ

అధ్వర్యమున జూన్ 26 న సాయంత్రము 5.30 గంటలకు ఒక సాహిత్య సమావేశ మేర్పాటు చేయబడినది. హిందీ ప్రచారసభా ప్రాంగణంలో జరుగు యీ సమావేశంలో శ్రీ వినాయక్ రావు విద్యాలంకార్ ఎం. పి. శ్రీ మతి సీతా యుద్ధవీర్ ఎం. పి, యితర స్థానిక సాహిత్యవేత్తలు, యితర చోట నుండి కొందరు కవులు పాల్గొనుచున్నారు.

(2 వ పేజి తరువాయి)

దేశ వ్యాపిత వుద్యోగావకాశాలమీద కేంద్రీకరించి పనిచేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక విషయం క్లుప్తంగా తెల్సుకుందాం. జాతీయ ప్రణాళికలో భాగంగా ప్రదేశ్ ప్లాను తయారుచేశారు మొదటి ప్లాను పరిమాణం 98 కోట్లుమాత్రమే. రెండవది 180 కోట్లు. మరి ఈమూడవది 806 కోట్లు. మనది వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం గనుక ఎక్కువ మొత్తం దీనికై ఖర్చుచేయబడుతున్నది. వ్యవసాయ కార్యక్రమాలు నీటివనరులు వీటికై 150 కోట్లు వెచ్చిస్తారు. విద్యుత్తుకు, పరిశ్రమలకుగాను మరో 80 కోట్లు. సంఘసేవా కార్యక్రమాలకు 56 కోట్లు ఖర్చుచేయాలని అంచనా. ఈప్రణాళికా కాలంలో నిర్వహించబోయే పథకాలలో చెప్పుకోదగ్గవి ఇవి: నాగార్జునసాగర్ ప్రాజెక్టు, కొత్తగూడెం థర్మల్ స్టేషన్, తెలంగాణా హైడ్రోథర్మల్ పథకం,విశాఖ మంజీర నీటి సప్లయి, పోచంపాడు, పంటధార ప్రాజెక్టులు అంతరాష్ట్ర వివాదాలు అడ్డురాకుండా వుంటే ఇవన్నీకూడా కొనసాగగలవు. పరిశ్రమలు, ఖనిజాభివృద్ధి విషయములో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలన్ని ప్రభుత్వ సంకల్పం. మంచి పారిశ్రామిక వాతావరణాన్ని ఏర్పరచే వుద్దేశ్యంతో 3 పెద్ద సంస్థలను నిర్మించారు. పెద్దతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్, చిన్న పరిశ్రమలకై మరో కార్పొరేషన్, మూడవది ఖనిజాభివృద్ధి సంస్థ. పరిశ్రమలకై ఇంకా పుష్కలంగా విద్యుచ్ఛక్తి నీటి వసతి వన్నులలో గ్రంపులు-మొదలైన సహాయాలు. ప్రభుత్వం చేస్తుంది. దీనివల్ల మన రాష్ట్రం వ్యవసాయంలో ఏవిధంగా ముందున్నదో, అట్లానే ఖనిజాలు విద్యుత్తు పరిశ్రమా రంగాలలోకూడ ఉచ్చస్థితినందుకుంటుంది. ప్లానుబడ్జెట్ 806 కోట్లలో 90 కోట్లు స్వంతంగా రాష్ట్రప్రభుత్వము సంపాదించుకుంటుంది. 200కోట్లు కేంద్రము కేటాయిస్తుంది. మిగతా 15 కోట్లు మన శక్తి సామర్థ్యాలనుపయోగించి ప్లాను పథకాలను సంపూర్ణంగా విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిమీద వున్నది.

(ఆకాశవాణి సౌజన్యంతో)

కచార్ జిల్లా కాంగ్రెసు ప్రతినిధి వర్గం

కేంద్ర మంత్రులతో చర్చించుటకు నేడే కలకత్తా ప్రయాణం

కరీంగంజ్, జూన్ 25

కచార్ పరిణామాలను, అస్సాం భాషాసమస్యను కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్. పనులు, గృహనిర్మాణము, సరాఫరా ఉప మంత్రి శ్రీ అనిల్ చాందాగారలతో చర్చించు నిమిత్తమై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ ఆహ్వానాన్నిపురస్కరించుకొని కచార్ జిల్లా కాంగ్రెసు ప్రతినిధి వర్గం ఒకటి జూన్ 26న కలకత్తాకు వెళ్ళుచున్నది.

ఈ ప్రతినిధి వర్గంలో సిల్చార్, హైలాకండి, కరీంగంజ్ జిల్లాల కాంగ్రెసు అధ్యక్షులు, రాజీనామా లిచ్చి కచార్ ఎం.ఏ.ఎల్. లతో సహా కొందరు కాంగ్రెసు నాయకులు యున్నారు.

కలకత్తా మాజీమేయర్ త్రిగుణ సేన్‌ను చర్చల్లో పాల్గొనుట కాహ్వానించాలని కరీంగంజ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రణేంద్రమోహన్ దాస్ శ్రీ బి సి. రాయ్‌నుకోరాడట.

భాషాసమస్యను చర్చించుటకు కచార్ కాంగ్రెసు ప్రతినిధివర్గం కేంద్ర దేశీయాంగ మంత్రిని, ప్రధాన మంత్రిని కలియు ఉద్దేశంతో జూలై మొదటివారంలో ఢిల్లీ వెళ్ళనున్నట్లు కూడ తెలిసింది.

అపరాజిత ఫిలింసు

నూతన ఫిలిం పంపిణీ సంస్థ

విజయవాడ, జూన్ 25

విజయవాడ గాంధీ నగరంలో అపరాజిత ఫిలింస్ అనే సినిమా డిస్ట్రిబ్యూషన్ సంస్థకు ప్రసిద్ధ చిత్రనిర్మాత శ్రీ నందమూరి త్రివిక్రమరావు యీనెల 18వతేదీ సాయంత్రం ప్రారంభోత్సవంచేశారు. ఉదయం సంస్థ కార్యాలయంలో ప్రధాన భాగస్వామి శ్రీ కె.సి. గంగ్వాల్ పూజ చేశారు.

సాయంత్రం సభ జరిగింది. శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. సి. గంగ్వాల్. శ్రీమతి సుశీల గంగ్వాల్ అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ జి.వి.ఎల్. శాస్త్రి, శ్రీజాస్తి నారాయణరావుగార్లు అపరాజిత ఫిలింసు తరపున, విజయవాడ ఫిలిం ప్రదర్శకుల తరపునా సన్మానపత్రాలు సమర్పించారు.

శ్రీ ఆర్.వి. రాఘవరావు అభినందనలు తెలిపారు.

శ్రీ బొడ్డపాటి సత్యనారాయణరావు పలుపురు ప్రముఖులు సంస్థను ఆశీర్వదిస్తూ పంపిన సందేశాలు చదివారు.

శ్రీయుతులు కాట్రగడ్డ బాజగోపాలరావు, చుండి వెంకన్నగారు ప్రసంగించారు.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జూన్ 23

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుంకులు బియ్యం	57-50 61-50
గుజ్జులు ,,	61.00 63-00
నెం 19 నెంబర్లు	57-50 63-00
దొడ్డు బియ్యం	55-50 56-50
గర్కలు	54-00 55-50
వానకరాంలు	61-00 63-00
బంగారుతీగెలు	63.50 65.00
గొట్టెబియ్యం	52.00 53.00
24 నెంబర్లు	64-00 66 50
ఎస్. కె. కె. బియ్యం	64-00 66-00
కొత్తసాంబరు	67-00 75-00
పాతసాంబర్లు	69-00 78-00
కుసుమబియ్యం	61-50 62-50
పచ్చజొన్నలు	86-00 86-00
చట్టిజొన్నలు	88-00 87-00
తెల్లజొన్నలు	88-00 40-00
పసుపు	120-00 122-0
కందులు పెద్దవి	43-00 44-00
కందులు చిన్నవి	87-00 89-00
మినుములు	55-00 60-00
సెనగలు	45-00 48-00
పెసలు	55-00 61-00
వులవలు	86-00 86-50
తెల్లం	24-00 45-00
మిరపకాయలు	90-00 120-00
చింతపండు	65-00 68-00
వుల్లిగడ్డ	14.00 19-00
యెల్లిగడ్డ	45-00 70-00
తెల్ల నువ్వులు	125-00 140-00
ఆముదాలు	69-00 70-00
దనియాలు	88 00 92-00
కుసుమలు	53-00 57-00
యిలాతిపల్కు పెద్దది	118-00 121-00
యిలాతిపల్కు సం॥18	88-00 92-00
బన్‌సిగోధుమలు	56-00 62-00
శర్బతి గోధుమలు	48-00 55-00
పత్తిగింజలు	82-00 87-50
కందిపప్పు	59-00 60-00
కందిపప్పు చిన్నది	49-00 52-00
సెనగపప్పు	50-00 56-00

మన రైల్వేల రవాణా సామర్థ్యం

లోపభూయిష్టంగా ఉన్నదని శ్రీ మహాదేవసింగ్

హైద్రాబాద్, జూన్ 25

అప్పుడప్పుడు మన రైల్వేలు కల్పించే రవాణా అవరోధాల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాలు నివారణోపాయాలకనుగొనాలని, మన రైల్వేల నడక నిర్వహణా సామర్థ్యం దృష్ట్యా ఇవి దేశఅవసరాల సమర్థంగా అదుకోలేవని ప్రతి ఒక్కరూ శంకించాల్సి వస్తున్నదని హిందీ మజ్దూర్ సభ అధ్యక్షులు శ్రీ బి. ఎస్. మహాదేవ సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ సింగ్ తమ ప్రకటనలో ఇలా తెలిపారు: ఈ మధ్యనే బొగ్గుకొరత కారణముగా మాచెర్ల సిమెంట్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి స్తంభించిపోయి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం మందగించే పరిస్థితి ఏర్పడిందని తెలుసుకున్నాం. ఒక్క సిమెంటు ఫ్యాక్టరీలే కాదు, ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర పరిశ్రమలుగూడా బొగ్గు కొరతను ఎదుర్కొనవలసివచ్చేలా ఉన్నది. ఈ కారణంవల్లనే వేలాది కార్మికులకు నిరుద్యోగం సంప్రాప్తమవుతున్నది. పారిశ్రామిక కేంద్రాలకు బొగ్గు సరఫరాకై తగినన్ని వాగెన్ల రైల్వేలు సమకూర్చలేకపోతుండటం తీవ్ర ఆందోళనకరమైన విషయం.

రైస్ మిల్లర్లుగూడా రు. 25 కోట్ల విలువ చేసే బియ్యం వాగెన్ల కొరతవల్ల సరఫరా చేయడానికి వీలులేక నిలిచిపోయిందని తెలుపుతున్నారు. ఇట్టి ఫిర్యాదులనే రైల్వేలపై అప్పుడప్పుడువింటూ ఉంటాము. ఈ పరిస్థితిని సద్దుబాటు చేయవలసిన అవశ్యకత ఎంతగానో ఉన్నది.

భారతదేశంలో ఖనిజాల ఉత్పత్తి

1960 లో 18 శాతం అభివృద్ధి

నాగపూర్, జూన్ 25

1960 లో భారతదేశంలో రు. 159) మిలియన్ల విలువగల ఖనిజాలు ఉత్పత్తి అయినవి. 1959 లో ఖనిజాల ఉత్పత్తి విలువ రు. 1409 మిలియన్‌లు. ఈ విధంగా ఖనిజాల ఉత్పత్తిలో రు. 181 మిలియన్‌లు అనగా 18 శాతం అభివృద్ధి సాధించబడినది.

ముప్పది సహకార వ్యవసాయ సంఘాలు

1961-62 లో మనరాష్ట్రంలో ఏర్పాటు

హైద్రాబాద్, జూన్ 25

1961-62 లో మూడు జిల్లాలలో ముప్పది సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పరచబడుతవి. ఆంధ్రప్రదేశ్‌కు మూడు పైలెట్ ప్రాజక్టులు అలాట్ చేయబడినవి.

మూడవ ప్రణాళికాకాలంలో సహకార వ్యవసాయానికై 32 వందల పైలెట్ ప్రాజెక్టుల ఏర్పరచడానికి భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్రతి పైలెట్ ప్రాజెక్టులో పదేసి సహకార వ్యవసాయ సంఘాలు ఉంటాయి.

ఈ పైలెట్ ప్రాజెక్టుల కార్యక్రమాన్ని అమలుపరచడానికి రాష్ట్ర స్థాయిలో ఒక బోర్డును ఏర్పరచవలసినదిగా భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినది.

ఈ సహకార వ్యవసాయ సంఘాలకు ఏవిధంగా సహాయమిచ్చేది ఇంకా భారత ప్రభుత్వం నిర్ణయించలేదు.

హుగ్లీపై స్టీమ్‌లాంచికి నిప్పు

8 వేల గ్యాలన్ల డీజిల్ ఆయిల్ 12 వేల బేళ్ళ జనపనార అగ్నికాహుతి

కలకత్తా, జూన్ 25

వారాబ్రిడ్జిసమీపాన హుగ్లీనది 8వేల గ్యాలన్ల డీజిల్ ఆయిల్ మ, 12వేల బేళ్ళ జనపనారను తీసుకు వెళ్లుచున్న "ఎమ్. బి. జైన్" అను స్టీమ్‌లాంచికి నిప్పంటుకొన్నది.అగ్నినిర్వాపకదళము 8 పంపులతో 8 గంటల పాటు అగ్నితో పోరాడి చివరకు అ